
ఈనాడు
సంగారెడ్డి
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



విద్యారంగానికి పెద్దపీట

ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, చిత్రంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతా, ప్రభాకర్, జడ్పీ అధ్యక్షురాలు రాజమణి తదితరులు

కార్పొరేటుకు ధీటుగా బలోపేతం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం మూడేళ్లలోనే 525 గురుకుల పాఠశాలలు మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సోమవారం సంగారెడ్డి మండలం కుల్పగూర్‌లో పశువుల యార్డును, ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలను ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు.. విద్యారంగానికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 57 పాలిటెక్నిక్ కళాశాలలుండగా.. వాటిలో 13 బాలికలకు ఉన్నాయని చెప్పారు. మూడేళ్లలో ఆ కళాశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ యంత్రాల ఏర్పాటుతోపాటు. ఒప్పంద అధ్యాపకులను నియమించినట్లు తెలిపారు. రూ.325 కోట్లతో ప్రత్యేక భవనాలు నిర్మించినట్లు వివరించారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో 95 నుంచి 98 శాతం వరకు విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగిందని, అదే ప్రైవేట్‌లో 65 శాతానికి పడిపోయినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థుల హాజరు శాతం 50 శాతం నుంచి 98 శాతానికి పెరిగిందని.. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కళాశాలల భవనాల నిర్మాణంలో తెలంగాణ వైద్య సేవల సదుపాయాలకల్పన సంస్థ, ఉన్నత విద్యా మౌలిక సదుపాయాల కల్పన సంస్థల మధ్య సమన్వయంలోపంతో తాత్సారం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆరెండింటోనూ ఒకే గొడుగు కిందికి తెచ్చి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేట కళాశాలకు వచ్చేందుకు ప్రత్యేకంగా దారి లేదని ఎమ్మెల్యే చింతప్రభాకర్ తెలిపారని, రహదారి బాగుకోసం, ప్రత్యేకంగా ప్రహరీ నిర్మాణానికి 15 రోజుల్లో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే రెండు ట్రిపుల్ ఈఈ కోర్సులు సాగుతున్నాయని, వచ్చే ఏడాదికి అదనంగా ...మిగతా 7లో

ఆరునూరైనా ప్రాజెక్టులు నిర్మిస్తాం

వ్యవసాయశాఖ మంత్రి పోచారం



మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సంగారెడ్డి అర్బన్: ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా.. ఆరునూరైనా ప్రాజెక్టులు నిర్మించి తీరుతామని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కందిలోని వ్యవసాయ కళాశాల విద్యార్థుల వసతి గృహ భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, తెదేపా నాయకులు నీటి పారుదల ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కోర్టుల్లో ఎన్ని కేసులు వేసినా.. తాము ఆగబోమని.. ఆ ప్రాజెక్టులు నిర్మించి.. తెలంగాణలో కోటి ఎకరాలకు సాగుకు నీటిని ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్ని కోట్ల ఖర్చు చేసేందుకైనా రాష్ట్ర ప్రభుత్వం వెనకాడబోదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి నూతన ఆవిష్కరణలతో రాష్ట్ర కీర్తిని పెంచాలన్నారు. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం రెండు కళ్ల లాంటివని.. ఈ రెండు రంగాలకు తెరాస ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. యువత కేవలం ఉద్యోగాల కోసం వేచి చూడకుండా.. స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. వచ్చే ఏడాది నుంచి సాగుకు ఎకరానికి రూ.4వేల ఆర్థిక సహాయం అందజేయనున్నామని.. ఇందుకోసం వచ్చే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.5వేల కోట్లు కేటాయించనున్నట్లు వివరించారు.

వృక్షానికి నిప్పు... పదేపదే తప్పు!

• జాతీయ రహదారిపై కూలిన భారీ చెట్టు



అకోలా జాతీయ రహదారిపై కూలిన వృక్షం

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: రోడ్డున వచ్చీపోయే వారు సేదదీరడానికి, పర్యావరణం పరిఢవిల్లడానికి నిజాంల కాలంలో నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా ఎదిగాయి. నాటి పాలకుల స్ఫూర్తిని అందిపుచ్చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుండగా... కొందరు వ్యక్తులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా ఉంటున్నారు. తమ స్వలాభం కోసం భారీ వృక్షాల మొదళ్లకు నిప్పు పెడుతున్నారు. సోమవారం అకోలా-హైదరాబాద్ 161వ జాతీయ ...మిగతా 7లో

• పుల్కల్ మండలం గొంగ్లూరుకు చెందిన అనూషమ్మ తన కుమారుడితో కలిసి సంగారెడ్డి శివారులోని శిల్పారామం ఎదురుగా ప్రతి సోమవారం జరిగే సంతకు వచ్చారు. ఇన్నాళ్లూ వ్యవసాయ పనుల్లో సాయపడిన ఎద్దును అమ్మకానికి ఉంచారు. అమ్మాలంటే మనసు ఒప్పడం లేదని, కానీ... పంటల పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు తీర్చాలంటే మరో మార్గం కానరావడం లేదని వాపోయారు. ఈ ఎద్దును అమ్ముతున్నాననే బాధతో తన కొడుకు ఉదయం నుంచి ఏమీ తినకుండా ఉండిపోయాడని చెప్పుకొచ్చారు. రైతులెవరూ ముందుకు రాకపోవడంతో చివరకు రూ.32 వేలకు కబేళాలకు తరలించే వ్యాపారులకు అమ్మేశానంటూ విలపించారు. పశువులు సాకే వారి చాలామంది ఇలాంటి దయనీయ పరిస్థితినే అనుభవిస్తున్నారన్నారు.

• కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నలుగురు రైతులు కోడెదూడెలను తీసుకొని సంతకు వచ్చారు. వీటిని అమ్మగా వచ్చిన డబ్బులతో కొంత మేర అప్పులు తీర్చి... మిగతా నగదును కుటుంబ అవసరాలకు వాడుకోవాలనేది వారి ఉద్దేశం. ప్రస్తుతం ట్రాక్టర్లతోనే వ్యవసాయ పనులూ పూర్తవుతుండటంతోనూ పశుపోషణ భారంగా మారిపోయిందని వారు వివరించారు.

తెగుతోంది... 'మూగ' బంధం

అప్పులు తీర్చేందుకు పశువుల అమ్మకం • అన్నదాతల నుంచి కబేళాలకు తరలుతున్న దైన్యం

ఈనాడు ప్రత్యేక పరిశీలన

ఈనాడు, సంగారెడ్డి

సాగులో తమకు చేదోడుగా ఉండే పశువులను ఇష్టం లేకపోయిన అన్నదాతలు వదిలించుకుంటున్నారు. వీటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో సాగుకు అవసరమైన పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులను తీర్చవచ్చనే ప్రధాన ఉద్దేశంతో వాటిని సంతలకు తరలిస్తున్నారు. ఈ సమయంలో అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో వందలాది పశువులను విక్రయించేందుకు తీసుకొస్తున్నారు. సంగారెడ్డి పట్టణ శివారులో ప్రతి సోమవారం జరిగే సంతకు ఇదే రీతిన వందలసంఖ్యలో పశువులను తోలుకొచ్చారు. ఇక్కడికి వచ్చిన రైతులను 'ఈనాడు' పలకరించగా... ఈ వారం రోజులు పశువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో అమ్మితే కొంత ఎక్కువ నగదు వస్తుందనే కారణంతో అమ్మకానికి పశువులు తీసుకొస్తున్నామని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యాంత్రీకరణ పెరిగిపోవడంతో పశువులు కొనేందుకు చాలా తక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నారని వారు చెబుతున్నారు. డిమాండ్ ఉన్నప్పుడే ఇలా వ్యాపారులకు అమ్మేస్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం సంతకు పశువులను అమ్మేందుకు అందరూ రైతులే వచ్చారు. కానీ కొనేందుకు అంతా వ్యాపారులే రావడం విశేషం.



సంతకు ఎద్దును తీసుకొచ్చిన గొంగ్లూరుకు చెందిన అనూషమ్మ

కొనేవాళ్లంతా వ్యాపారులే

ఈ సంతకు పెద్దవయసున్న ఎద్దులతో పోల్చితే కోడెదూడలు, సాగుకు పనికి వచ్చేవే ఎక్కువగా ఉన్నాయి. వాస్తవానికి ఈ సంతలో అమ్మకాలు, కొనుగోళ్లు రైతుల మధ్యనే జరగాలి. ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. అమ్మేవాళ్లంతా రైతులుంటే.. కొనేవాళ్లలో ...మిగతా 7లో

దళారీ గుప్పిట్లో వచ్చిన సీటు



- దందాకు తెరలేపుతున్న కొన్ని కళాశాలలు
- మెడికల్, ఇంజినీరింగ్‌లో కమీషన్ల పంట

ఈనాడు, హైదరాబాద్

విద్యారంగంలో దళారుల దందా జోరుగా సాగుతోంది. నచ్చిన కళాశాలలో ఇష్టమైన కోర్సుల్లో సీటు ఇప్పిస్తామంటూ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు దళారులు నమ్మబలుకుతున్నారు. నగరంలో చాలా కళాశాలలు సీట్లు భర్తీ చేసుకొనేందుకు వీరిని ఆశ్రయిస్తున్నాయి. ఒక్కొక్క సీటుకి 10 నుంచి 30 శాతం కమీషన్ ఇస్తున్నాయి. ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టకుండానే దళారులు ఆర్జిస్తున్నారు. మెడికల్, ఇంజినీరింగ్ డిగ్రీల్లో చేరాలనుకునే విద్యార్థుల సమాచారాన్ని వీరు పలుమార్గాల్లో సేకరిస్తున్నారు. వీరికి తరచూ ఫోన్‌చేసి ఎక్కడ సీటు కావాలన్నా ఇప్పిస్తామని, సీటు వచ్చిన తర్వాతే కమీషన్ ఇవ్వండని పలువురు దళారులు అభ్యర్థులకు వివరిస్తున్నారు. నగరంలో చాలా కళాశాలలు ఈ దళారులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది.

డబ్బులు ఇవ్వొద్దంటూ ప్రచారం

ప్రతి సీటు దళారుల ద్వారా భర్తీ అయితే కళాశాలల యాజమాన్యాల నుంచి కమీషన్ ఇస్తున్నాయి. సీటు ఇప్పించినందుకు అభ్యర్థుల నుంచి ఎంతో కొంత సొమ్మును దళారులు వసూలు చేస్తున్నారు. సీట్లు, కోర్సులు ఎక్కడ ఎంపిక చేసుకోవాలన్నా చేస్తున్న ఉద్యోగాలకు అభ్యర్థుల తల్లిదండ్రులు సెలవులు పెట్టి తిరగాల్సి వస్తోంది. దళారులను ఆశ్రయిస్తే సమగ్ర సమాచారం చరవాణిల్లో అందిస్తున్నారని పలువురు వీరినే ఆశ్రయిస్తున్నారు. కొందరు దళారులు ముందస్తుగా డబ్బులు కాజేసి ముఖం చాటేస్తున్నారు. ఇలాంటి పలు సంఘటనలపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. సీట్లు ఇప్పిస్తామంటున్న దళారులను నమ్మి డబ్బులు ఇవ్వద్దని పోలీసులు.. కళాశాలల వద్ద గోడపత్రికలను ఏర్పాటు చేయిస్తున్నాయి.

ఇతర రాష్ట్రాల్లోనూ హవా

మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని ఏ కళాశాలలో కావాలన్నా ఇప్పిస్తామంటూ దళారులు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చెన్నైలోని కళాశాలలకు ఈ దళారులు అభ్యర్థులను పంపిస్తున్నారు. మెడికల్‌సీటులో ఒక్కొక్కరి నుంచి ముందుగా రూ.20 వేల వరకు తీసుకుంటున్నారు. సీటు ఖరారు అయిన తర్వాత ఒప్పందం ప్రకారం మిగతా మొత్తాన్ని దళారులు వసూలు చేసుకుంటున్నారు. సీట్లు ఉన్నాయా అని ఏదైనా కళాశాలకు ఫోన్ చేస్తే కనీసం సమాచారం చెప్పని ఉద్యోగులు.. దళారులకు సమగ్ర సమాచారం ఇచ్చేస్తున్నారు. కళాశాలల యాజమాన్య ప్రతినిధులతోను దళారులు ఫోన్‌లో అభ్యర్థుల తల్లిదండ్రులతో మాట్లాడించడం విశేషం. అభ్యర్థుల నుంచి డబ్బులను బ్యాంకు ఖాతాల్లో వేయకూడదని నిబంధన విధిస్తున్నారు. కొందరు దళారులు విదేశాల్లో కళాశాలలతో ఒప్పందాలు కుదుర్చుకొని నగరంలో కార్యకలాపాలు సాగిస్తున్నారు.

వారి చేతుల్లోకి ఎలా వెళ్తున్నాయి?

నగరంలోని ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల సమగ్ర సమాచారం దళారుల చేతుల్లోకి చేరిపోతోంది. అభ్యర్థులకు చరవాణిలో దళారులు సంప్రదింపులు చేస్తున్నారు. ఎంసెట్, మెడికల్‌లో ర్యాంకులు సాధించిన వారి వివరాలు దళారులు సేకరించారు. ఏదైనా పరీక్ష ఫలితాలు అభ్యర్థుల తరపున ఇతరులు ఎవరైనా చూడాలంటే ఓటీపీ లేదా పుట్టినతేదీ, నెల వంటి సమాచారం అడుగుతుంది. అలాంటిది పూర్తి బయోడేటా దళారులకు ఎలా చేరుతోందనే అంశంపై యాజమాన్యాలపై ఆరోపణలున్నాయి. సమాచారాన్ని కొందరు దళారులకు అమ్మేస్తున్నారనే విమర్శ ఉంది. ఆయా ప్రవేశ పరీక్షల సమాచారాన్ని కంప్యూటరీకరణ చేసేవారిలో ఎక్కువ మంది ఒప్పంద ఉద్యోగులే. వారికి వచ్చే కొద్దిపాటి జీతంతో సంతృప్తి చెందకుండా అభ్యర్థుల సమాచారాన్ని ఇతరులకు అందజేసి పలువురు సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం.

పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణం



సహస్ర మృతదేహం

హత్నూర, న్యూస్‌టుడే: అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డిప్లొమా(బీఎస్సీ) విద్యార్థిని వసతి గృహంలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన తుర్కలఖానాపూర్ శివారులోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో చోటుచేసుకుంది. జిన్నారం సీఐ శ్యామల వెంకటేశ్, ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన కమ్మరి రాజశేఖర్, అరవింద దంపతులకు కూతురు సహస్ర(17), కుమారుడు సాత్వీక్ రోషన్(13) ఉన్నారు. 2016లో అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డిప్లొమాలో చేరిన సహస్ర ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కళాశాలకు చెందిన వసతి గృహంలో ఉంటూ చదువుకుంటోంది. ఆదివారం రాత్రి సహస్ర తాను ఉంటున్న గదిలోని సీలింగ్ ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుంది. అర్ధరాత్రి తోటి స్నేహితులు నిద్ర లేచేసరికి సహస్ర మృతదేహం ఫ్యానుకు వేలాడుతూ కనిపించడంతో వెంటనే యాజమాన్యానికి సమాచారం అందించారు. సహస్ర చనిపోయిన విషయాన్ని యాజమాన్యం సోమవారం కల్వకుర్తిలో ఉంటున్న తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకున్నారు. సహస్ర రాసినట్లు భావిస్తున్న ఒక లేఖను స్వాధీనం చేసుకున్న పోలీసులు లేఖలోని అక్షరాలు, ఆమె పుస్తకాల్లోని చేతి రాతను పరిశీలిస్తున్నారు. 'దేవుడా నరకం అనుభవిస్తున్నా.. ఈ కాలేజీలో చదవడం వ్యర్థం' అంటూ అక్కడక్కడ గోడలపై రాసిన రాతల్ని పోలీసులు గుర్తించారు. వాటిని ఎవరు రాశారనే కోణంలో విచారణ ప్రారంభించారు. అక్కడి విద్యార్థులను, యాజమాన్యాన్ని వేర్వేరుగా విచారించి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులు ఆందోళనకు సిద్ధపడటంతో పోలీసులు నిలువరించారు. ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

యాజమాన్యమే కారణం...

కూతురు మరణానికి కళాశాల యాజమాన్యమే కారణమని సహస్ర తల్లిదండ్రులు రాజశేఖర్, అరవింద ఆరోపించారు. చదువుతోపాటు భరతనాట్యంలో మంచి ప్రావీణ్యం చూపడం తట్టుకోలేని సీనియర్లు తరచూ వేధిస్తూ హేళన చేసేవారని కూతురు చాలాసార్లు చెప్పిందని, అదే విషయాన్ని ఏవో భిక్షపతి దృష్టికి తీసుకుపోగా పట్టించుకోకపోవడంతో వారి ఆగడాలు మితిమీరి ప్రాణాలు తీసుకుందని తండ్రి ఆరోపించారు. వసతిగృహంలో వసతులు, భోజనాలు బాగా లేవు. చదువు కూడా సక్రమంగా చెప్పకుండా కేవలం ఫీజులపైనే దృష్టి పెడుతున్నారు. ఒక్కో గదిలో పది మంది విద్యార్థుల్ని బలవంతంగా ఉంచుతూ మహిళా వార్డెన్‌ను నియమించకుండా ఇబ్బందులకు గురి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా వర్నికి చెందిన శిరీష అనే ఇంజినీరింగ్ విద్యార్థిని మే 16న చదువుతున్న కళాశాల భవనం నుంచి కిందకు దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మర్చిపోకముందే మరో విద్యార్థిని మృతిచెందడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

గంజాయి మొక్కలు స్వాధీనం



విరునాయక్‌తండా శివారులో పట్టుకున్న గంజాయి మొక్కలు

మొగడంపల్లి (జహీరాబాద్ అర్బన్): పంట పొలంలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని రైతుపై కేసునమోదు చేసినట్లు ఆబ్కారీ ఎస్ఐ సుభాష్ చందర్‌రావు తెలిపారు. మొగడంపల్లి మండలం విరునాయక్ తండాలో చెందిన రైతు చందూ పొలంలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడనే సమాచారంతో సోమవారం సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలించగా 180 గంజాయి మొక్కలు గుర్తించి తొలగించి దహనం చేసినట్లు చెప్పారు.

మా కష్టాల్ని పట్టించుకోలేదు

సిద్దాపూర్ తండా వాసుల ఆవేదన



విచారణ చేస్తున్న డీఎంహెచ్‌వో మోజీరాం

కోహీర్, న్యూస్‌టుడే: కాలానుగుణంగా వ్యాపించే వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే తండాలో అతిసారం వ్యాపించిందని తండావాసులు ఆరోపించారు. గతంలో అపరిశుభ్రత తాండవిస్తున్నా, తమ కష్టాలను విన్నవించుకుందామన్నా ఒక్క అధికారి కూడా ఇప్పటి వరకు తండా వైపు కన్నెత్తి చూడలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగాలు వచ్చిన తర్వాతనే మా తండాకు అధికారులు వస్తున్నారని వారు వాపోయారు. సిద్దాపూర్ తండాను సోమవారం ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా తండా వాసులు అధికారులు, నాయకులతో సిద్దాపూర్ వాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. సరిహద్దు ప్రాంతంలో ఉన్న గిరిజన తండా అభివృద్ధి పట్ల పట్టించుకునే నాథుడే కరవయ్యారని వారు వాపోయారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దుస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారి మోజీ రాంరాథోడ్ అతిసారం బారిన పడ్డ రోగులను పరిశీలించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, జడ్పీటీసీ స్రవంతిరెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భిక్షపతి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీధర్, సర్పంచి రాచయ్య, ఎంపిటీసీ సభ్యురాలు స్వర్ణలత, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్

నారాయణఖేడ్: డీఎస్సీని ప్రకటించడంలేదని ఆవేదనకు గురై అనారోగ్యం పాలై మృతిచెందిన ఖేడ్‌కు చెందిన రామకృష్ణ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం చెల్లించడంతోపాటు ఉపాధ్యాయ శిక్షణ పొందిన అతడి చెల్లెలు భాగ్యలక్ష్మికి ఉద్యోగం ఇవ్వాలని డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్రకార్యదర్శి మఠంశివానందస్వామి డిమాండ్ చేశారు. అయిదేళ్లుగా డీఎస్సీ నియామకాలు లేకపోవడంతో వేలాదిమంది అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మెగా డీఎస్సీని ప్రకటించి కొత్తజిల్లాల ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. వచ్చేనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మెగా డీఎస్సీ కోసం ఖేడ్‌లోని రామకృష్ణ ఇంటి నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు పాదయాత్ర చేపట్టాలనే యోచనలో ఉన్నామని తెలిపారు.



ఖేడ్ ఆర్టీసీ డిపో వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్టు



రహదారిని సర్వే చేస్తున్నప్పటి చిత్రం

విస్తరణకు ఆమోదం..

అభివృద్ధికి అవకాశం

50వ నంబరు జాతీయ రహదారికి మహర్దశ ● పూర్తిచేసేందుకు ప్రభుత్వం అడుగులు

న్యూస్‌టుడే, నారాయణఖేడ్

ఖేడ్ మండలం నిజాంపేట నుంచి ఖేడ్, మనూరు, న్యాల్‌కల్ మీదుగా కర్ణాటకలోని బీదర్ వరకు ఉన్న రహదారిని కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల కిందట జాతీయ రహదారిగా గుర్తించింది. దీనికి 50వ నంబరును కేటాయించింది. ర.భ.శాఖ పరిధిలో ఉన్న దీనికి జాతీయ హోదా రావడంతో నాలుగు వరుసలుగా విస్తరించేందుకు రూ.250 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు ప్రణాళిక (డీపీఆర్) సిద్ధం చేసి ఆరునెలల కిందటే కేంద్ర ప్రభుత్వానికి పంపారు.

రాష్ట్రంలోని 2,915 కిలోమీటర్ల జాతీయ రహదారుల విస్తరణకు తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపగా అందులో నిజాంపేట-ఖేడ్-బీదర్ 50వ జాతీయ రహదారి ఉంది. ప్రస్తుత నిర్ణయంతో నాలుగు వరుసలుగా నిర్మితమై తెలంగాణ-కర్ణాటకల మధ్య రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయి. 150 కి.మీల మేరనున్న సంగారెడ్డి-నాందేడ్-అకోలా 161వ నంబరు జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది రూ.2,300 కోట్లను మంజూరు చేసింది. ఈ రహదారి ఖేడ్ నియోజకవర్గంలో 25 కి.మీల మేర ఉంది. వివిధ మార్గాల విస్తరణతో ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉంటుంది.

● 161 సంగారెడ్డి-నాందేడ్-అకోలా జాతీయ రహదారిలో ఉన్న ఖేడ్ మండలం నిజాంపేట నుంచి ఖేడ్, మనూరు, న్యాల్‌కల్, డప్పురు మీదుగా కర్ణాటకలోని బీదర్ వరకు 80 కి.మీలుగా ఉన్న ర.భ.శాఖ రహదారిని ఏడాది కిందట కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిగా గుర్తించిన విషయం విధితమే. దీనిని ర.భ.శాఖ నుంచి జాతీయరహదారుల విభాగానికి రెండేళ్లకిందటే బదిలీ చేశారు.

నాలుగు వరుసలుగా..

నిజాంపేట నుంచి బీదర్ వరకు ఈ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఈ మార్గంలో వాహనాల రాకపోకల రద్దీ, విస్తరణకు సంబంధించిన సర్వే పనులను ఏడాది కిందట ఓ ప్రైవేటు కన్సెల్టెన్సీకి అప్పగించారు. సంబంధిత కన్సెల్టెన్సీ వారు దాదాపు నెలరోజులపాటు పలుచోట్ల శిబిరాలను ఏర్పాటు చేసి నిత్యం వాహనాల రాకపోకలు, ఏ రకం వాహనాలు ఎన్ని రాకపోకలు సాగిస్తున్నాయనే విషయాలను సర్వేలో భాగంగా నమోదు చేసుకున్నారు. నాలుగు వరుసలుగా విస్తరించే విషయంపైనా సర్వే చేశారు. ఖేడ్, మనూరు, ఇబ్రాహీంపూర్‌ల వద్ద బైపాస్ రహదారులను(మళ్లింపు రహదారులు) నిర్మించాలని నిర్దేశించారు. ఖేడ్ పట్టణంలోనూ విస్తరించాలని నిర్ణయించారు. అందుకుగాను రూ.250 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసి సమగ్ర ప్రాజెక్టు ప్రణాళికను రూపొందించి కేంద్రప్రభుత్వానికి పంపించారు. తాజాగా కేంద్రప్రభుత్వం విస్తరణకు అమోదం తెలిపింది.



ఖేడ్ పట్టణంలో గుంతల మయమైన జాతీయ రహదారి

రవాణా సదుపాయాలు మెరుగు

ఈ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరిస్తే తెలంగాణ-కర్ణాటక-మహారాష్ట్రాల మధ్య రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయి. బీదర్ నుంచి కర్ణాటక, మహారాష్ట్రలోని వివిధ పట్టణాలకు జాతీయ రహదారుల అనుసంధానంతోపాటు పలు మార్గాల్లో రెండు వరుసల రహదారులు ఉన్నాయి. దీంతో తెలంగాణలోని వివిధ జిల్లాలనుంచి కర్ణాటక, మహారాష్ట్రాలోని పలు పట్టణాలు, పుణ్యక్షేత్రాలకు రెండు, నాలుగు వరుసలతోకూడిన ఈదారి దగ్గరిదారి అవుతుంది. దూరాభారం గణనీయంగా తగ్గుతుంది. కర్ణాకటలోని బీదర్‌కు ఆనుకునే మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ఉంది. ఈమార్గం ద్వారా కర్ణాటకతోపాటు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలకు సైతం రవాణాపరంగా మేలు జరుగుతుంది.

తగ్గనున్న మూలమలుపులు

నిజాంపేట-ఖేడ్‌ల మధ్య దూరం 15 కిలోమీటర్లు. అయితే 15 కి.మీలలోనే 25 మూలమలుపులు ఉన్నాయి. అందులో 10 అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి వద్దే అత్యధికంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. విస్తరణలో భాగంగా ఖేడ్, నిజాంపేటల మధ్యనున్నవి, ఖేడ్ నుంచి బీదర్ వరకు ఉన్నవి సైతం తగ్గించనున్నారు. దీంతో ఇబ్బందులు తప్పనున్నాయి.

బీదర్ రోడ్డుకు 'జాతీయ' గుర్తింపు



న్యూస్‌టుడే, జహీరాబాద్

జహీరాబాద్- బీదర్ రహదారికి జాతీయ రహదారి హోదా ఖరారైంది. ఈ మేరకు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతేడాది హైదరాబాద్‌లో జరిగిన జాతీయ రహదారి కాంగ్రెస్ (ఇండియన్ రోడ్ కాంగ్రెస్) కార్యక్రమానికి వచ్చిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ రాష్ట్రంలోని 21 రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు ఆమోదం తెలిపారు. ఇందులో వివిధ రహదారులతో పాటు జహీరాబాద్, బీదర్ రహదారి ఉండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సరిహద్దు బంధం.. బీదర్-జహీరాబాద్.. పక్కపక్కనే ఉన్న వేర్వేరు రాష్ట్రాలకు చెందిన ప్రధాన పట్టణాలు. బీదర్ పట్టణం కర్నాటకలో జిల్లా కేంద్రంగా.. జహీరాబాద్ పట్టణం తెలంగాణలోని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్నాయి. మన రాష్ట్రానికి చెందిన పలు గ్రామాలు బీదర్ పట్టణ సమీపం వరకు ఉండగా, ఆ రాష్ట్రానికి చెందిన అనేక గ్రామాలు జహీరాబాద్ పట్టణానికి సమీపం వరకు ఉండడంతో ఆ రాష్ట్ర ప్రజలు జహీరాబాద్‌కు, మన రాష్ట్రానికి చెందిన వారు బీదర్ పట్టణానికి నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు.

ప్రయాణం మెరుగు.. జహీరాబాద్- బీదర్ పట్టణాల మధ్య 30కిలోమీటర్ల దూరం గల ఈ రహదారి ఈ రెండు పట్టణాలతో పాటు ఇటు హైదరాబాద్, అటు ఉద్గీర్, భాల్కి పట్టణాల మధ్య రాకపోకలకు సైతం ఉపయోగపడుతుంది. నిత్యం తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రాలకు చెందిన బస్సులు తిరగటంతో పాటు, లారీలు, ఆటోలతో పాటు ఇతర ప్రైవేటు వాహనాలు కూడా ఎక్కువగానే తిరుగుతుంటాయి. ఇదే రోడ్డుపై ట్రైడెంట్ చక్కెర కర్మాగారం ఉండడంతో సీజన్‌లో చెరకు లారీలు, ఎడ్ల బండ్లు కూడా ఎక్కువగా తిరుగు తుండటంతో తరుచుగా అంతరాయం ఏర్పడుతోంది. ఈ రోడ్డును జహీరాబాద్ -బీదర్ పట్టణాల మధ్య నాలుగులైన్లుగా విస్తరిస్తే మన రాష్ట్రంలోని ప్రజలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

వంతెనలు నిర్మిస్తే మేలు.. ముఖ్యంగా బీదర్-హైదరాబాద్ వెళ్లే ప్రధానమైన ఈ రహదారిపై బీదర్-జహీరాబాద్ మధ్యలో రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడం, ఇరుకైన వంతెన ఉండటంతో ఇబ్బందులు తప్పటం లేదు. ప్రధానంగా గంగ్వార్ చౌరస్తా, కొత్తూర్ శివారులో నారింజ ప్రాజెక్టుపై ఇరుకైన వంతెనా ఉండటంతో పాటు నాలుగు చోట్ల రైల్వే గేట్ ఉంటుంది. దీంతో రైలు వచ్చిన ప్రతిసారి వాహనాలు చాలాసేపటి వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. అందుకే జహీరాబాద్ శివారులో ఒక్కచోట, బీదర్ శివారులో ఒక్కచోట రైల్వే వంతెన నిర్మించడంతో పాటు నారిజం ప్రాజెక్టుపైన ఇరుకైన వంతెనను విస్తరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.



నారింజ ప్రాజెక్టుపై ఇరుకుగా ఉన్న వంతెన

ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజావిజ్ఞప్తుల దినంలో ఎస్పీకి ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి అర్బన్: కోర్టు తీర్పును ధిక్కరిస్తూ ప్లాట్ల ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి మండలానికి చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో భాగంగా జిల్లా నలు మూలల నుంచి పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులో అన్ని రకాల అనుమతులు తీసుకొని.. రెండు గదులతో షట్టర్లు నిర్మించామని.. వాటిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ● ప్రేమించిన వ్యక్తితో పెళ్లి చేసుకోవడానికి తల్లి దండ్రులు ఒప్పకోలేదు. ఇంట్లో నుంచి వెళ్లి ప్రేమించిన వ్యక్తితో ఓ దేవాలయంలో పెళ్లి చేసుకున్నాం. మా తల్లి దండ్రులు నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారని.. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మాకు రక్షణ కల్పించాలని పుల్కల్ మండలానికి చెందిన ఓ మహిళ వేడుకున్నారు. ● అదనపు కట్నం తేవాలని నిత్యం భర్త వేధింపులకు పాల్పడుతున్నారని.. న్యాయం చేయాలని జహీరాబాద్‌కు చెందిన మహిళ విన్నవించారు. ● అంతకు ముందు నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి పలువురు బాధితులు వచ్చి అర్జీలు అందజేశారు. వాటిని పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

'వెల్‌నెస్ కేంద్రం పనులు వేగవంతం చేయండి'

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో వెల్‌నెస్ కేంద్రం పనులను సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరిశీలించారు. అక్కడ పనులు నెమ్మదిగా సాగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆస్పత్రి ఆర్ఎంఓ సంగారెడ్డి, సీడీసీ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నరహరిరెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పటాన్‌చెరు

అమరవీరుల సంస్మరణ సభ

కొండాపూర్: సీపీఎంతో పాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొండాపూర్ సీపీఎం కార్యాలయం ఆవరణలో విద్యుత్తు అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ.. విద్యుత్తు అమర వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. అంతకుముందు విద్యుత్తు అమరవీరుల చిత్రపటాలకు నివాళి అర్పించారు. నాయకులు ఆసిఫ్ అలీ, ప్రవీన్, ఎల్లేశ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు మిన్న.. పరిష్కారం సున్నా..!

న్యూస్‌టుడే, అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డి పేట పంచాయతీ పరిధిలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరిష్కరించాలని కోరుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టాలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. కొన్ని ఇలా..

నీరంతా వృథా...

పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో మినీట్యాంకునకు కుళాయి సక్రమంగా లేక నీరంతా వృథాగా పోతుంది. చాలా రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకుంది. ఆ నీటితో పరిసరాలన్నీ చిత్తడిగా మారుతున్నాయి. స్థానికులకు నీరు సరిపోవడం లేదు. జలబాండాగారానికి కుళాయి సరిగ్గా బిగించాలని స్థానికులు కోరుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించి కాలనీ వాసులకు సరిపడ నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.



ఇందిరమ్మ కాలనీలో...

రోడ్డు లేక ఇబ్బందులు

ఇందిరమ్మ కాలనీలో రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరేళ్ల క్రితం నిర్మించిన ఈ కాలనీలో రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు ఎంతో కాలంగా కోరుతున్నారు. చిన్న వర్షం కురిసినా రోడ్డంతా చిత్తడిగా మారిపోతున్నాయి. పాదచారులు కూడా నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మాణం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



ఇందిరమ్మ కాలనీలో రోడ్ల దుస్థితి

సమస్యలను పరిష్కరిస్తున్నాం...

–సువర్ణ, పంచాయతీ కార్యదర్శి

పంచాయతీ పరిధిలో ప్రజలకు ఉన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. నిధులు లేకపోవడంతో ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆలస్యం అవుతుంది. ఎక్కడైన సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వాటిని పరిష్కరిస్తాం.

ప్రమాదకరంగా నియంత్రిక

పంచాయతీ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో రోడ్డు ప్రక్కన విద్యుత్ నియంత్రిక తక్కువ ఎత్తులో ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పక్క పక్కనే రెండు విద్యుత్తు నియంత్రికలు ఉన్నా.. ఒక దానిని తక్కువ ఎత్తులో.. కమ్యూనిటీ భవనం స్థలంలో ఏర్పాటు చేశారు. చిన్నారులు తిరిగే స్థలం కావడంతో కాలనీ వాసులు ఆ నియంత్రికను అక్కడి నుంచి తొలగించాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించాలని విన్నవిస్తున్నారు. ఈ నియంత్రికను ఎత్తులో ఏర్పాటు చేస్తే మేలు.



బీఎస్ఆర్ కాలనీలో ప్రమాదకరంగా..

నిరుపయోగంగా తొట్టి

రూ. లక్షలు పెట్టి పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టిల నిర్వాహణ లేక వృథా అవుతున్నాయి. కిష్టారెడ్డిపేట పశువుల ఆసుపత్రి వద్ద పశువులు దాహం తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టి నిరుపయోగంగా ఉంది. పశువులను తీసుకుని ఆసుపత్రికి వచ్చిన వారు నీటి కోసం స్థానికంగా ఉన్న చెరువులోకి వెళ్లాల్సి వస్తుంది. ఆసుపత్రి వద్ద ఉన్న తొట్టిలో నిరంతరం నీరు ఉంచాలని రైతులు కోరుతున్నారు.



పశువుల ఆసుపత్రి ముందు..

సైనికుల ఎంపికల్లో ప్రాధాన్యం

సోలక్‌పల్లి, జిన్నారం: సైనికుల ఎంపికల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఆల్ ఇండియా యాదవ మహాసభ యువజన విభాగం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం యువజన విభాగం మండల అధ్యక్షుడు జె సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీకి పోస్టు కార్డులు పంపే కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ సంఘం ప్రతినిధులు మధు, శ్రీకాంత్, నర్సింగరావు, మహేశ్, వెంకటేశ్ యాదవ్ లేఖలు పంపే వారిలో ఉన్నారు.

విజయంపై తెదేపా సంబురాలు

జిన్నారం: జిన్నారంలో సోమవారం తెదేపా నాయకులు సంబురాలు నిర్వహించారు. నంద్యాలలో తెదేపా అభ్యర్థి విజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ మండల నేతలు శ్రీకాంత్, భిక్షపతి, నర్సింలు ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు. చంద్రబాబు హయాంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని నేతలు పేర్కొన్నారు.

గుమ్మడిదల: ఉప ఎన్నికలలో తెదేపా విజయం సాధించడంపై గుమ్మడిదల మండల నాయకులు సంబురాలు చేసుకున్నారు. సోమవారం సాయంత్రం గుమ్మడిదల మండల తెదేపా అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తుందనడానికి ఈ విజయమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాములుగౌడ్, సూర్యనారాయణ, నారాయణస్వామి పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఉపాధ్యక్షుడు ఏ నర్సింలు విజ్ఞప్తి చేశారు. ఐడీఏ బొల్లారంలో విలేకరులతో మాట్లాడారు. ఈ పద్ధతిని వ్యతిరేకిస్తూ.. సెప్టెంబరు 1న నిర్వహించే సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2004 నుంచి ఉద్యోగాల్లో నియామకమైన వారికి పింఛన్ లేకపోవటం అన్యాయమన్నారు.

సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి

గుమ్మడిదల: గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని గుమ్మడిదల సర్పంచి ఇందెల సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గుమ్మడిదలలో హనార్ పరిశ్రమ సాయంతో భూగర్భ మురుగు కాలువ నిర్మాణం పనులకు సర్పంచి సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచి నరేందర్‌రెడ్డి, పరిశ్రమ ప్రతినిధి దుర్గాప్రసాద్‌రావుతో కలిసి ప్రారంభించారు. సర్పంచి మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పం రావడం అభినందనీయమన్నారు. కేసీఆర్ హయాంలో పరిశ్రమలు గ్రామాలభివృద్ధికి ముందుకు వస్తున్నాయన్నారు. మండల తెరాస అధ్యక్షుడు కుమార్‌గౌడ్, తెరాస సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, దర్గారెడ్డి, కత్తుల రమేశ్, రవికాంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి వినతి

గుమ్మడిదల: గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం లేక నానా ఇబ్బందులు పడుతున్నామని, సరైన స్థలం చూపించాలని జిల్లా కలెక్టర్కు గుమ్మడిదల పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం వినతిపత్రం సమర్పించారు. గుమ్మడిదల వ్యవసాయ సహకారం సంఘం పరిధిలో 10 వ్యవసాయ గ్రామాలు ఉన్నాయని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

కానిస్టేబుల్ మృతి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అరుణ్‌కుమార్(46) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేటకు చెందిన ఆయన రెండు నెలలుగా అనారోగ్యంతో ఉండటంతో సికింద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరారు. అయినా ఫలితం లేక మృతి చెందారు. సీఐ ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసనాయుడు పటాన్‌చెరు ఠాణా సిబ్బంది సంతాపం తెలిపారు.

పనిచేసే వారికే పట్టం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ప్రజలకు మేలు చేసేవారికే న్యాయం జరుగుతుందని జడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు నంద్యాల ఎన్నికల్లో తెదేపా విజయం సాధించినందుకు సోమవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ కూడలిలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, సుబ్బారావు, తుకారాం, కోటి, సర్వోత్తంరెడ్డి, దస్తగిరి, నరేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, నిజాముద్దీన్, బాబా పాల్గొన్నారు.

అవగాహన సదస్సు 29న

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: బీఎంఎస్ ఆధ్వర్యంలో భవిష్యనిధిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు బీఎంఎస్ జిల్లా సంఘటన కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సదస్సును సంగారెడ్డి భారతీయ కిసాన్‌భవన్‌లో ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి భవిష్యనిధి సభ్యులు జగదీశ్వరరావు, కేంద్ర కార్మికవిద్యాబోర్డు ఛైర్మన్ లక్ష్మారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం సీనియర్ నాయకులు వాజిద్ అలీ అన్నారు. పటాన్‌చెరు శ్రామిక భవన్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు పోరాట అమర వీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో ఆగస్టు 28న విద్యుత్తు ఛార్జీల పోరాటం సందర్భంగా జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు కార్యకర్తలు మృతిచెందారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, బీవీఆర్‌కే రాజు, మూర్తి, ఆంజనేయులు, విఠల్, కృష్ణ, మోహన్ పాల్గొన్నారు.



అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్: దోసకాయ రూ. 40, దొండకాయ 40, బంగాళదుంప 16, చామదుంప 35, టమాట 50, బెంగుళూరువంకాయ 30, వంకాయ 40, తెల్లవంకాయ 40, క్యాబేజ్(ఒకటి)20, క్యాలిఫ్లవర్(ఒకటి) 30, గోకరకాయ 50, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 50, బెండకాయ 30, కాకరకాయ 30, చిక్కుడుకాయ 40, బీరకాయ 30, కీర 30, క్యారెట్ 50, బొబ్బరికాయ 30, బీన్స్ 40, సొరకాయ 15, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(6) రూ. 10, మునగకాడలు(3) రూ. 20

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: రామచంద్రాపురంలో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌లో ఇబ్బందులు నెలకొన్న దృష్ట్యా మంగళవారం నాలుగు గంటలపాటు విద్యుత్తు ఉండదని ఏడీఈ అమృతరావు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులతో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

ఎంఎంటీఎస్ సమయాలు



పటాన్‌చెరు అర్బన్ : (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా: 4.25, 05.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

పటాన్‌చెరు

విద్యుత్తు చౌర్యంపై కేసు

సంగారెడ్డి టౌన్: విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం అంగడి కిష్టాపూర్‌కు చెందిన శ్యాంసుందర్‌పై కేసు నమోదు చేసినట్లు విద్యుత్తు విజిలెన్స్ సీఐ శ్యాంప్రసాద్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదుచేసి సంగారెడ్డిలోని జిల్లా కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

సందడిగా వినాయక నవరాత్రులు


నవ్య బృందావన్ కాలనీలో మట్టి గణపతి


కానుకుంటలో...


ఐడీఏ బొల్లారంలో పూజలు చేస్తున్న భక్తులు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు పట్టణంలో వినాయక నవరాత్రులు సందడిగా జరుగుతున్నాయి. కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడుని ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణ పరిధిలో రాఘవేంద్రకాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో భాజపా మహిళామోర్చా రాష్ట్ర కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్‌చెరు గ్రేటర్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పుష్పానగేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలగణేష్ యూత్ అసోసియేషన్ శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు కాలనీ వాసులు నిర్వహించారు.



గుమ్మడిదల: వినాయకనవరాత్రులను పురస్కరించుకుని గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గుమ్మడిదల జై గణేష్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాడు. చిన్ని కృష్ణుల చిలిపి చేష్టల మధ్య ఆసీనుడైన గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. నిర్వాహకులు ప్రతి రోజు ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేస్తున్నారు. కానుకుంట గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి నిర్వహకులు ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం పూజలనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాలలో వినాయకమండపాల వద్ద సందడి కనిపిస్తుంది.


పూజలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

అమీన్‌పూర్, న్యూస్‌టుడే : అమీన్‌పూర్ మండల పరిధిలో వివిధ గ్రామాల్లో వినాయక మండపాల్లో గణపతి పూజలు కొనసాగుతున్నాయి. వాడవాడల్లో గణపతి పాటల్ని భక్తులు ఆలపించారు. పోటాపోటీగా మండపాలను ఏర్పాటు చేశారు. బీరంగూడ శివాలయం చౌరస్తాలో ఉన్న మండపం అందరినీ ఆకట్టుకుంటుంది. సోమవారం ఎంపీటీసీ సభ్యురాలు కాట సుధారాణి ప్రత్యేక పూజలు చేశారు. సాయి కాలనీలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపంలో భాజపా రాష్ట్ర నాయకుడు ఆదెల్లి రవీందర్ పూజలు చేశారు. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని నవ్య బృందావన్‌నగర్ కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు.

జిన్నారం: వాడవాడలా నవరాత్రి ఉత్సవాల సందడి కనిపిస్తోంది. ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో తెరాస నేతలు కె బాల్‌రెడ్డి, చంద్రారెడ్డిలు పూజలు చేశారు. తరువాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖాజీపల్లిలోని పలు వాడల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచి మమత, నవీన్‌కుమార్, అశోక్, గద్దె చిన్న నర్సింహ, భీమా పాల్గొన్నారు. గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఎటు చూసినా మట్టి గణనాథులే దర్శనమిస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి అందించిన మట్టి గణనాథులను పూజిస్తున్నారు.

వీరభద్రనగర్, గుమ్మడిదల: వీరభద్రనగర్ వినాయక మండపాల వద్ద రాష్ట్ర భాజపా కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. మండపాలల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉన్నాయని కితాబిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట సురభి కుమార్‌గౌడ్, నరసింహారావు ఉన్నారు.


గుమ్మడిదలలో జై గణేష్ యూత్ ఆధ్వర్యంలో


బీరంగూడ శివాలయం చౌరస్తాలో


సందర్శించిన భాజపా నేతలు

రామచంద్రాపురం రూరల్ న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండల గ్రామాల్లోని వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. రామచంద్రాపురం అశోక్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ మండపంలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ పూజల్లో పాల్గొన్నారు. రామచంద్రాపురంలో వినాయకమండపంలో జరుగుతున్న పూజలకు భాజపా నేతలు అంజిరెడ్డి, గోదావరి హాజరయ్యారు. కార్పొరేటర్లు సింధూ ఆదర్శరెడ్డి, అంజయ్య యాదవ్‌లు పూజలు చేయించుకున్నారు. బీరంగూడ మండపంలో ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి హాజరయ్యారు.

హలో ఈనాడు



సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు

పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232

పటాన్‌చెరు అర్బన్:

సమస్య : పటాన్‌చెరు మార్కెట్‌కు వెళ్లే రహదారిలో తవ్వకాలు జరిపారు. దీనితో గుంతలుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నాం.

–సంతోష్, మార్కెట్

సమాధానం : త్వరలోనే గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం.

–హనుమంతు, ఏఈ

సమస్య : పటాన్‌చెరు పట్టణ కూడలిలో ఆటోలతో ఇబ్బంది నెలకొంది.

–రాజశేఖర్, పటాన్‌చెరు

సమాధానం: ఆటోలతో ఇబ్బంది లేకుండా సిబ్బందికి సూచిస్తాం.

–శ్రీనివాసనాయుడు, ట్రాఫిక్ సీఐ

సమస్య : పటాన్‌చెరు పట్టణంలో దోమల బెడద ఇబ్బందిగా మారింది.

–రాజేష్, పటాన్‌చెరు

సమాధానం : దోమలను నివారించేలా సిబ్బందితో మందులు చల్లి నివారిస్తాం

–నాగార్జున్‌రెడ్డి, దోమలనివారణ పర్యవేక్షకుడు

ఆయుధ కర్మాగార కార్మికుల వినతి

సంగారెడ్డి టౌన్: ఆయుధ కర్మాగార కార్మికుల సమస్యలను కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ దృష్టికి తీసుకువెళ్లినట్టు ఓడీఎఫ్ బీఎంఎస్ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి, జేసీఎం సభ్యులు నరేష్‌కుమార్, ఓడీఎఫ్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓడీఎఫ్‌కు ఆదివారం వచ్చిన కేంద్ర మంత్రికి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. పరిశ్రమ ఏర్పాటు కోసం భూములు కోల్పోయిన వారికి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఓటీ (ఓవర్ టైం)లో అలవెన్సులో ఏమాత్రం కోత విధించవద్దని కోరినట్లు పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవటం ద్వారా పరిశ్రమలో మెరుగైన ఉత్పత్తులకు అవకాశం ఉంటుందని ఇందుకోసం ఓడీఎఫ్ ఆవరణలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోండి

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఎంపీపీ శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పటాన్‌చెరు మండల పరిషత్తు సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారులు సహకారం అందించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు ఇప్పటికే అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని వివరించారు. పనులకు నిధులు మంజూరు కావడం లేదని ఎంపీటీసీ సభ్యుడు బాలరాజు చెప్పారు. నిధులు, విధులు లేనందున సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని చేస్తున్నామని చెప్పారు. దీంతో సభ్యులు బయటకు వెళ్లారు. సమావేశ మందిరానికి తాళం వేశారు. చేసిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయకపోతే సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు వాపోయారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అనంతరెడ్డి, తహసీల్దార్ గిరి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


హాజరైన సభ్యులు


సమావేశమందిరానికి తాళం వేసిన ఎంపీటీసీలు

సమాజం నుంచే జానపదం పుట్టింది

పాలనాధికారి మాణిక్కరాజ్

సంగారెడ్డి టౌన్: సమాజం నుంచే జానపదం పుట్టిందని పాలనాధికారి మాణిక్కరాజ్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జానపద జాతర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఐబీ నుంచి పరిపాలన కార్యాలయం వరకు కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిపాలన కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాలనాధికారి మాణిక్కరాజ్ మాట్లాడుతూ జానపద కళాకారులు రాణించాలని సూచించారు. రాబోయే తరానికి జానపద కళలు వారసత్వ సంపదగా అందించాలని పేర్కొన్నారు. జానపద జాతర కార్యక్రమంలో ముద్దంగుల ఎల్లయ్య బృందం పల్లెసుద్దులు, నర్సింలు బృందంచేసిన చిడుతల రామాయణం ప్రదర్శన, మాళోత్ సక్రి బృందపు లంబాడీ నృత్యం, మహ్మద్ బృందం గుస్సాడి నృత్యం ఆకట్టుకున్నాయి. అనంతరం కళాబృందాలకు పాలనాధికారి ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా రెవెన్యూ అధికారి రఘురాం శర్మ, జిల్లా పౌరసంబంధాల అధికారి యామిని, జిల్లా సంక్షేమాధికారి మోతి, జిల్లా విద్యాధికారి విజయకుమారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 73370 41857.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 82978 55908.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

DISTANCE EDUCATION

University Admissions For BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Maw Blisc Mlisc Ct: 9603937005.

JOB TRAINING

GST, Tally ERP9 Sales & Training @ Tally Institute Sanga Reddy -By Pass Road ✆ 8328676943, 9490784350

ASTROLOGY

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్ర॥ 96188 53326.

HOUSE FOR SALE

Veerabhadra Nagar, beside Dist Court. Near Sai Ram Hospital 355 Sq.Yards ✆ 9949110157, 9491565209

LEASE / RENT

సంగారెడ్డి 'X' రోడ్, జనప్రియ హోటల్ వెనుకల నూతనంగా నిర్మించబడిన డూప్లెక్స్ ఇల్లు G+1, 4800 Sft కారు పార్కింగ్. అద్దెకు ఇవ్వబడును ✆ 9490118606

WANTED

సంగారెడ్డి/ పోతిరెడ్డిపల్లిలో అపార్ట్‌మెంట్ (> 900 చ॥అ॥, <4 సం॥ ఓల్డ్) రెడీ టూ మూవ్ అమ్మకానికి ఉంటే కాల్ చేయండి. 9492094754.

JOBS

Wanted Senior Accountant M/F, Site Supervisor (BITU Men Roads Experience. Tipper Drivers @ Tupran. Ph: 9032229786/ 8886922228. Salary: 15K.

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kplof-fice@gmail.com web site: www.krushitek.com

Wanted Prod. Sup. Chemist Accountant Electrician 1-3 yrs Exp ✆ 9492921966 Email: production@apexhcp.in Nr. ICRISAT, PTC.

వర్నిలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు నందు శిక్షణ ఇచ్చి జాబ్ ఇప్పించబడును. Q: 8వ తరగతి ఆపైన. సం॥ ✆: 9490640409, 8978788537.

Hydలో 5 Star Hotelsలో, ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ: 18-30, రూం+మీల్స్ ఫ్రీ. జీ: 12,000- 14,500/- ✆ 8187842675, 7702136573.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ - 9030225252.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9553009758/ 9652236957.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రీఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీతం: 10 వేలు to 17 వేలు/ PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9553650060/ 9553632447

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

సంగారెడ్డిలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కావలెను. జీతం: 6000 + కమీషన్. అర్హత: 10వ తరగతి, ఆపైన ✆ 9666235337, 7842423222

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నర్సింగ్ సిబ్బంది బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ (DMLT. B.Sc MLT) ఇంటర్వ్యూ తేది: 2-9-17, సమయం: 11am to 4pm, శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్, సంగారెడ్డి. Cont: 9849549216

మీ జిల్లా మండలాల్లో ఉద్యోగం కొరకు 10th, Inter, Deg, ITI (స్త్రీ/పు) కావలెను. జీ: 8-10 వేలు. మీ ఫోన్/పోస్టల్ అడ్రస్ SMS చేయండి. శార్వాణి(గ్రూప్స్), wgl. 8008950772.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో టెలీకాలింగ్ చేయుటకు, చక్కగా మాట్లాడగల యువతులు కావలెను. జీతం 7 వేలు (నో టార్గెట్) + ఇన్సెంటివ్స్ & మార్కెటింగ్ డోర్ టు డోర్ బాయ్స్ కావలెను. SR నగర్ Ph: 8885262727.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

I.I.T కంది కేశవరెడ్డి స్కూల్ ప్రక్కన బాలాజి వెంచర్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు 30-50 వయస్సుగల భార్యభర్తలు కావలెను ✆ 7893372992

FACULTY / TEACHERS

Teachers to Teach High School Social Studies & Primary Teachers in A Reputed School at Isnapur 'X' Road. Ptc. Mdl. ✆ 8686078899

SECURITY GUARDS

Wanted Freshers Security Guards for Hyd & Sec-Bad. Q: 10-Inter, Sal: 9K-15K & ESI+ PF+ Pension. ZV Consultancy, 040- 23563457/ 9063293457

సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, ఇంటర్/ డిగ్రీ: గార్డ్స్, SSC, 21-37 వయస్సు 5'8" ఎత్తు, మంచి దేహదారుఢ్యము కలవారు ప్రముఖ వాణిజ్య సంస్థకై తెల్లాపూర్ (బి. హెచ్. ఇ. ఎల్.) మరియు శ్రీనగర్ కాలనీ (పంజాగుట్ట) వద్ద పనిచేయుటకు కావలెను. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి. ఆకర్షణీయమైన జీతము, పి. ఎఫ్. ఇ. యస్. ఐ., బోనస్ & ఇన్సెంటివ్స్ కలవు. అర్హులైన వారు వెంటనే 9963640077, 9010000750 నెంబర్లలో సంప్రదించగలరు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రజావాణిలో పాలనాధికారికి వినతులు



అర్జీలు స్వీకరిస్తున్న పాలనాధికారి మాణిక్కరాజ్



కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన బాధితులు

సంగారెడ్డి టౌన్: భూ సర్వే కోసం గత సంవత్సరం మే 25న దరఖాస్తు చేశా. ఇప్పటివరకు సర్వే చేయటం లేదని కంగ్టి మండలం బోర్గికి చెందిన మాణిక్‌రావు పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు విన్నవించేందుకు వివిధ గ్రామాల నుంచి బాధితులు సోమవారం పరిపాలన కార్యాలయానికి వచ్చారు. అర్జీదారుల నుంచి పాలనాధికారి మాణిక్యరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి రఘురాంశర్మ, ఆయా శాఖల అధికారులు వినతులు స్వీకరించారు.

- మండల కేంద్రంలో చిరుదుకాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నానని, రహదారి విస్తరణలో భాగంగా మా డబ్బాను తొలగించటంతో ఉపాధి లేకుండాపోయిందని న్యాల్‌కల్‌కు చెందిన దివ్యాంగుడు రాజు ఫిర్యాదుచేశారు. ఉపాధి మార్గం చూపాలని కోరారు.
- ఇంటి స్థలం ఇప్పించాలని మండల కేంద్రమైన రామచంద్రాపురానికి చెందిన వెంకటేశ్వరమ్మ వినతిపత్రం సమర్పించారు. దివ్యాంగురాలినని.. నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- అక్రమ డిప్యూటేషన్‌తో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని మొగుడంపల్లి మండలం రాయిపల్లి తండాకు చెందిన పలువురు ఫిర్యాదు చేశారు.
- తమ భూమి కబ్జాచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరుకు చెందిన నవాజ్‌రెడ్డి కోరారు.
- ఆసుపత్రిలో ప్రసవం జరిగి మూడు నెలలు గడుస్తున్నా తమకు ప్రభుత్వపరంగా అందాల్సిన సాయం, కేసీఆర్ కిట్టు కూడా ఇవ్వటం లేదని రేగోడ్ మండలం దోసపల్లి తండాకు చెందిన స్వరూపాబాయి ఫిర్యాదుచేశారు.
- ఆసరా పింఛను ఇచ్చి ఆదుకోవాలని న్యాల్‌కల్ మండలం మీర్జాపూర్‌కు చెందిన వీరమ్మ కోరారు.



అర్జీ ఇచ్చేందుకు వచ్చిన వీరమ్మ

- బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా రుణమాఫీ నిధులు ఇతరుల ఖాతాలోకి వెళ్లాయని.. పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన కరవైందని, విచారించి న్యాయం చేయాలని ఝరాసంఘం మండలం బీడెకన్నెకు చెందిన గొల్ల నాగమ్మ విజ్ఞప్తి చేశారు.
- వసతిగృహంలో చదువుతూ మా కుమారుడు వెంకటేశ్ 2013లో జేసీబీ గుంతలో పడి మృతిచెందాడని, ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సంగారెడ్డి మండలం అంగడిపేటకు చెందిన లక్ష్మయ్య కోరారు.

చదువుకోలేని వారికి సార్వత్రిక విద్య వరం

సంగారెడ్డి మున్సిపాలిటీ: చదువుకోలేని వారికి, చదువు మధ్యలో మానేసిన వారికి సార్వత్రిక విద్య వరం లాంటిదని జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ అన్నారు. సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయ ఆవరణలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సార్వత్రిక విధానంలో పది, ఇంటర్మీడియట్‌ను అమలు చేస్తుందన్నారు. అర్హులైన వారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సార్వత్రిక విద్య రాష్ట్ర సమన్వయకర్త పీవీ సునీత మాట్లాడుతూ.. 15 సంవత్సరాలు దాటిన వారు పదో తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు మాత్రమే ఇంటర్మీడియట్ చదివేందుకు వీలుంటుందన్నారు. ఉపాధ్యాయులు ప్రచారం చేసి ఎక్కువ మంది చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాధికారిణి ఐ. విజయకుమారి, మెదక్ జిల్లా విద్యాధికారిణి సరోజినీదేవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, సార్వత్రిక విద్య జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి, జిల్లా నోడల్ అధికారి లింబాజీ, విద్యాశాఖ ఏడీ విజయ, సంగారెడ్డి జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ మణిదీప, మెదక్ జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ భాస్కర్, ఆర్ఎంఎస్ఏ ఉప విద్యాధికారి వీరేశం, మండల విద్యాధికారి డీసీఈబీ కార్యదర్శి వీరారెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఆందోళన

సంగారెడ్డి మున్సిపాలిటీ: నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో సోమవారం ఆందోళనకు దిగారు. స్థానిక ఐబీ నుంచి జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పాలనాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పాలనాధికారి మాణిక్యరాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ విధానం రద్దు చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. ధర్నాలో తెలంగాణ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, నాయకులు సంజీవరెడ్డి, అంజిరెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సాబేర్‌అలీ, ప్రధాన కార్యదర్శి హరికిషన్, టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాలస్వామి, టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సచ్చిదానందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జాక్టో నాయకులు

'వైద్య కళాశాల సాధించే వరకు ఉద్యమిస్తాం'



అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డికి వైద్య కళాశాల సాధించే వరకు ఉద్యమిస్తామని తెలంగాణ ఐకాస జిల్లా ఛైర్మన్ వై. అశోక్ కుమార్ అన్నారు. మెడికల్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 20 లక్షల జనాభా ఉన్న జిల్లాకు మెడికల్ కళాశాల లేకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ మాట్లాడుతూ.. మెడికల్ కళాశాల సాధన కోసం తాము కూడా ముందుండి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐకాస జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్, డివిజన్ కార్యదర్శి తుల్జారెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సురేశ్, సీపీఐ నాయకులు రహమాన్, నీలిదండు నాయకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తెగుతోంది... 'మూగ'బంధం



కోడెదూడలను విక్రయానికి పెట్టిన మల్కాపూర్ రైతులు

(మొదటిపేజీ తరువాయి) అత్యధికులు వాటిని మాంసం కోసమే తీసుకుంటున్నారు. పశువులను అమ్మకానికి తెచ్చిన వారూ ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నారు. రైతులు ఎవరూ కొనడం లేదు... అందుకే ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం కసాయివాళ్లకే విక్రయిస్తున్నామని వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలానికి చెందిన రైతు రామచంద్రం వివరించారు. పుల్కల్ మండలం శివ్వంపేటకు చెందిన రైతు మల్లేశం, ఫసల్‌వాది తండాకు చెందిన మరో రైతు మాట్లాడుతూ.... పంటల కోసం తెచ్చిన అప్పులు ఎంతోకొంత తీరుతాయనే ఉద్దేశంతో ఈ రోజు సంతకు పశువులను తెచ్చామన్నారు. కొనేవాళ్లలో పశువులను సాకే వారు ఎవరూ లేరన్న విషయం తమకూ తెలుసన్నారు. ఇలా జరుగుతుంటే సంబంధిత శాఖల అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనల మేరకు... పశుసంవర్ధక, పోలీసు, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి పశువులు కేవలం ఒక రైతు నుంచి మరో రైతుకు మాత్రమే వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. పశువైద్యుడు ఇక్కడే ఉండి విక్రయాలు చేస్తున్న పశువులతో మనుషులకు ఏవైనా వ్యాధులు సోకే అవకాశం ఉందా? వాటి ఆరోగ్య పరిస్థితి ఏంటి? అనే విషయాలను పరీక్షించాలి. ఇక్కడ అమ్ముతున్న ప్రతి పశువు వివరాలనూ నమోదు చేయాలి. కానీ కేవలం ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు మాత్రమే సంత వద్దకు వచ్చి కబేళాలకు తరలించేందుకు పశువులు అమ్మడం, కొనడం చేయవద్దని సూచిస్తూ కనిపించారు. మిగతా శాఖల వారి జాడ కూడా కనిపించలేదు.

విద్యారంగానికి పెద్దపీట



రోడ్డు బురదమయంగా మారడంతో సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రారంభోత్సవానికి ట్రాలీ ఆటోలో వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, చిత్రంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తదితరులు

(మొదటిపేజీ తరువాయి) సివిల్ ఇంజినీరింగ్ కోర్సును ప్రవేశ పెడతామన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు రాజమణి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రికి తప్పని తిప్పలు

ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనం వరకు వెళ్లాలంటే సంగారెడ్డి-నర్సాపూర్ ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న మట్టిరోడ్డుపై కిలో మీటరు ప్రయాణించాల్సి ఉంటుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ రోడ్డు బురదమయంగా మారింది. వాహనాలు వెళ్లేందుకు అనువుగా లేదు. దీంతో ప్రత్యేకంగా ఒక ట్రాలీ ఆటోను ఏర్పాటు చేశారు. అందులోనే ఉప ముఖ్యమంత్రి కడియ శ్రీహరి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, మెదక్ జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెళ్లారు. ప్రారంభోత్సవం ముగిసిన తర్వాత మళ్లీ అదే ట్రాలీ ఆటోలోనే తిరిగి వచ్చారు. అధికారులు ఆ వాహనం వెనకాలే బురదలో నడుచుకుంటూ వెళ్లారు. అంతకుముందు కల్పగూర్ శివారులో రూ.75 లక్షలతో నిర్మించిన పశువుల మార్కెట్ యార్డును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్‌రాజ్, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు శంకరి విజయేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, పట్లోళ్ల నరహరిరెడ్డి, కాసాల రాంరెడ్డి, పి.మనోహర్ గౌడ్, కంది, చిల్వేరి ప్రభాకర్, బైండ్ల అశోక్, ఆర్.వెంకటేశ్వర్లు, జలాలుద్దీన్‌బాబా, విఠల్, నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

మర్కూక్‌లో ప్రారంభమైన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

ములుగు, మర్కూక్, న్యూస్‌టుడే: క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరు ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్సీ పాతూర్ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నర్సారెడ్డి అన్నారు. సోమవారం మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని రకాలుగా చేయూతను అందిస్తోందన్నారు. క్రీడలను సమర్థంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న మర్కూక్ పాఠశాల ఉపాధ్యాయులు, అన్నిరకాల వసతులు కల్పించిన దాత సూర్యరాజు, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడలకు సంబంధించిన జెండాను నర్సారెడ్డి ఎగరవేయగా క్రీడా జ్యోతిని సుధాకర్‌రెడ్డి వెలిగించారు. కార్యక్రమంలో గజ్వేల్ గడా అధికారి హనుమంతరావు, డీఈవో కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు సత్తయ్య, రామచంద్రం, ఉమ్మడి మెదక్ జిల్లా నెట్‌బాల్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సుజాత, ఎంఈవో వెంకటేశ్వర్‌గౌడ్, జిల్లాలోని 22 మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల జెండాను ఎగరవేస్తున్న ఆర్డీసీ ఛైర్మన్ నర్సారెడ్డి



జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి



వర్షంలో సాధన చేస్తున్న విద్యార్థులు

వర్షంతో నిలిచిన ఆటలు

ఉదయం 11 గంటల నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. దీంతో కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులు పూర్తిస్థాయిలో మాట్లాడలేకపోయారు. మరోవైపు వర్షంలో తడుస్తూనే విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. వర్షం కారణంగా సోమవారం సాయంత్రం వరకు ఎలాంటి ఆటలు నిర్వహించలేదు. కొందరు విద్యార్థులు వర్షంలోనే సాధన చేశారు. సాయంత్రం 4 గంటల తర్వాత కొన్ని ఆటలను నిర్వహించారు.

ఇక ప్రసవ వేదనకు చెల్లు

● హుస్నాబాద్ ఆసుపత్రిలో వైద్య నిపుణుల నియామకం ● ఇద్దరు గైనకాలజిస్టులు, ఒక మత్తు వైద్యుడు

న్యూస్‌టుడే, హుస్నాబాద్

హుస్నాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలకు వైద్య నిపుణులు వస్తున్నారు. దీంతో కొన్నాళ్లుగా రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలనే లక్ష్యం మేరకు ముందుగా ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులు, మత్తుమందు వైద్య నిపుణుడిని నియమించారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి, సైదాపూర్, వరంగల్ అర్బన్ జిల్లాలోని భీమదేవరపల్లి మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారు. ఇటీవల హుస్నాబాద్ ఆసుపత్రిని 30 నుంచి 50 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ కొత్త భవనాన్ని ప్రారంభించిన తర్వాత ఔట్ పేషెంట్ల సంఖ్య పెరిగింది. గర్భిణులకు సుఖ ప్రసవాలకు అవకాశం లేకపోవడంతో శస్త్ర చికిత్సలకు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేసేవారు. స్థానికంగా ఆసుపత్రి ఉండి వైద్య నిపుణులు లేని కారణంగా శస్త్ర చికిత్సలు జరిగేవి కావు. దీంతో గర్భిణుల కుటుంబీకులు తీవ్ర అసౌకర్యానికి గురవడమే కాకుండా ఆసుపత్రి ఉన్నా ఉపయోగం లేదని విమర్శలు ఉండేవి. ఇక్కడ వైద్య నిపుణులను నియమించాలని కొంత కాలంగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల హుస్నాబాద్‌లో ఆసుపత్రి ప్రారంభించిన వైద్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, రాష్ట్ర మంత్రి హరీశ్‌రావుల దృష్టికి నిపుణుల నియామకం ఆవశ్యకతను వివరించారు. జిల్లాలో కొత్తగా చేపడుతున్న వైద్య నిపుణుల నియామకాల్లో హుస్నాబాద్‌కు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. నాలుగు రోజుల క్రితం హుస్నాబాద్‌లో జరిగిన సభలో వైద్య నిపుణుల నియామకాల గురించి మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులను నియమించారు. స్త్రీ వైద్య నిపుణుల నియామకంతో ఇక ప్రసవాలు చేయడంలో ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయి. మూడు నెలల క్రితం ప్రారంభించిన కొత్త భవనంలో ఆపరేషన్ థియేటర్ ఉన్నా శస్త్ర చికిత్సలకు సంబంధించిన పరికరాలు సరఫరా కాలేదు. వాటి సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రిలో పిల్లల వైద్య నిపుణులు, జనరల్ వైద్యుల నియామకం చేపట్టాల్సి ఉంది.



హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి

ముగ్గురు వైద్య నిపుణుల నియామకం

– సౌమ్య వైద్యాధికారిణి, హుస్నాబాద్

హుస్నాబాద్ ఆసుపత్రికి విజయలక్ష్మి, సమత అనే ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులను నియమించారు. వారిలో సమత గతంలో మెటర్నటీ సెలవులో వెళ్లగా మూడు రోజుల క్రితం తిరిగి విధుల్లో చేరారు. మత్తు మందు వైద్య నిపుణుడిని నియమించారు. వారు సోమ, గురువారాల్లో చేర్యాల ఆసుపత్రిలో మిగిలిన రోజుల్లో ఇక్కడ పనిచేస్తారు. మంగళవారం సిద్దిపేటలో పాలనాధికారి సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో నిపుణుల నియామకం ఇతర విషయాలు తేలనున్నాయి.

వృక్షానికి నిప్పు... పదేపదే తప్పు!

(మొదటిపేజీ తరువాయి) రహదారిపై భారీ వృక్షం కూలడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అల్లాదుర్గం మండలం కాయిదంపల్లి, రాంపూర్ గ్రామాల మధ్య సోమవారం వర్షం ధాటికి రహదారిపై చెట్లు కూలిపోయాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి రెండు కిలోమీటర్ల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో అల్లాదుర్గం గ్రామం నుంచి వెంకట్‌రావుపేట మీదుగా రేగోడు నుంచి పెద్దశంకరంపేటలోని జాతీయ రహదారి ద్వారా రాకపోకలు సాగించాల్సి వచ్చింది. నిజాంకాలంలో నాటిన భారీ మర్రి వృక్షం మొదలుకు నిప్పు పెట్టిన కారణంగానే గాలివానకు అది కూలిపోయి రహదారిని మొత్తం కమ్మేసింది. వృక్షాన్ని రహదారిపై నుంచి తొలగించేందుకు పెద్దశంకరంపేట నుంచి జేసీబీ, క్రేన్‌లను తీసుకొచ్చారు. సుమారు మూడు గంటల పాటు శ్రమించి కొమ్మలను తొలగించారు. మండలంలోని ఇదే రహదారిపై రాంపూర్ గ్రామ శివారులో కూలిన భారీ వృక్షాన్ని సైతం తొలగించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రవీందర్‌రెడ్డి, ఎస్సై గౌస్, పోలీసు బృందం సాయిబాబా, విఠల్‌గౌడ్, నర్సింలు, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా వ్యక్తులు వృక్షాలకు నిప్పు పెట్టడం ఆపాలని పోలీసులు సూచించారు.



రోడ్డుపై భారీగా నిలిచిన వాహనాలు

పలుకు.. తేనెలొలుకు..!

- ఆదరణతోనే మనుగడ
- ప్రాథమిక స్థాయిలో నిర్లక్ష్యం వద్దు
- నేడు తెలుగు భాషా దినోత్సవం



'తెలుగు భాష తియ్యదనం.. తెలుగు భాష గొప్పదనం..
తెలుసుకున్న వాళ్లకు తెలుగే ఒక మూలధనం..'

అన్నారో కవి.. 'దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన భాష మనది.. అమ్మపాలతో సమానమైంది మాతృభాష. ఒక విషయాన్ని మాతృభాషలో చెప్పినంత మధురంగా మరో భాషలో చెప్పలేం. తేనెలాంటి తియ్యదనం తెలుగు భాష సొంతం. ఆ గొప్పదనాన్ని గుర్తించే 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా కొనియాడారు. ఒక జాతి సంస్కృతి, సంప్రదాయాలు కాపాడాలన్నా.. చరిత్ర చిరకాలం నిలవాలంటే మాతృభాష పరిరక్షణతోనే సాధ్యమవుతుంది. నేడు 'తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

ప్రభుత్వ కార్యాలయాల్లో చాలా చోట్ల ఇప్పటికీ ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలోనే కొనసాగుతున్నాయి. పరిపాలన కార్యాలయంలోని ఏ విభాగంలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో మిగతా శాఖల కార్యాలయాల్లోనూ ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారు. గతంలో ప్రభుత్వ శాఖల్లో తెలుగు భాషా అమలుతీరుపై ప్రతినెలా నివేదికలు పంపేవారు. ఇప్పుడు అది కనిపించటం లేదు. దీంతో దస్త్రాలన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి. ప్రతి దస్త్రం తెలుగులోనే ఉండాలి. ఉత్తర, ప్రత్యుత్తరాలు వ్యవహారిక భాషలోనే సాగితే సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఉత్తర్వులు ఆంగ్లంలోనే ఉంటుండటంతో కింది స్థాయి ఉద్యోగులు ప్రశ్నించలేక, అందులో ఏముందో సరిగా అర్థంకాక నానా అవస్థలు పడుతున్నారు. అందరికీ అర్థమయ్యే భాషలోనే పాలనా వ్యవహారాలు సాగించాల్సిన అవసరముంది.

వాడుక భాష సజీవమైంది

గ్రాంధికంలో సాగే సంభాషణ కొందరికే అర్థమవుతుంది. అందుకే వాడుక భాషలో వచ్చే రచనలు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. సామాజిక సంస్కరణల్లో వాడుక భాషలో వచ్చిన రచనలదే కీలక పాత్ర. అంతేకాదు.. మాతృభాషలో రాణించలేని వారు ఇతర భాషల్లోనూ రాణించలేరనేది మేధావుల మాట.. అందుకే ఇతర భాషలపై వ్యామోహం ఉన్నా.. మన అవసరాల కోసం ఆసక్తి చూపినా.. మాతృభాషను విస్మరించడం సరికాదు.

ఈ రోజే ఎందుకంటే..

గ్రాంధికం, పరభాషా పదాలకు చోటు లేనిదే వ్యవహారిక భాష. ఇది పండితులకే కాదు.. పామరులకూ సులభంగా అర్థమవుతుంది. నాడు ఉన్న భాషా కట్టుబాట్లను ఎదురిస్తూ.. గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషోద్యమం నిర్వహించారు. గ్రాంధిక భాష రాజ్యమేలుతున్న తరుణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర, ప్రత్యుత్తరాలు, సాహిత్యం.. ఇలా అన్నింటా వ్యవహారిక భాషను అమలు చేయాలని పరితపించారు. ఆయన జయంతి (ఆగస్టు 29)ని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.



అ..ఆ..లు రాయలేని దైన్యం

బేస్‌లైన్ పరీక్షలో తేటతెల్లం

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ:



అవును.. ఇది నిజం.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు కరవయ్యాయి. ఇటీవల నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షల్లో ఈ విషయం తేటతెల్లమైంది. అ..ఆ లు కూడా సరిగా రాయలేని స్థితిలో చాలా మంది విద్యార్థులు ఉన్నారు. తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం.. అన్ని తరగతులు ఒకే దగ్గర నిర్వహించడం.. కారణమేదైనా మాతృభాషలో విద్యార్థులు వెనకబడటం ఆందోళన కలిగిస్తోంది. ఉన్నత పాఠశాలల్లో చేరిన తరువాత వీరికి అ..ఆ లు నేర్పించాల్సి వస్తుంది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సామర్థ్యాల్లో వెనకబడి ఉన్నారని జిల్లా అధికారుల తనిఖీల్లోనూ వెల్లడవుతోంది. జిల్లాలో 1250 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 48 శాతం విద్యార్థులకు అ..ఆ లు రాయడం.. చదవడం రాదని గుర్తించారు. ముందుగా ఏకోపాధ్యాయ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. సరైన వసతులు లేకపోవడం వల్ల కూడా ఉపాధ్యాయులు గైర్హాజరవుతున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి. మండల విద్యాధికారులు, సీఆర్పీలు నిరంతరం పరిశీలన చేస్తేనే ఇక్కడ బోధన మెరుగవుతుంది.

ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి

– మంజుశ్రీ, అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి



ప్రస్తుతం తెలుగు భాషా వినియోగం బాగానే ఉన్నా.. పాలనాపరమైన వ్యవహారాల విషయంలో వాడుక భాషకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరముంది. ప్రజలకు అర్థమయ్యే భాష ఉండాలని గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషిని కొనసాగించాలి. తెలుగు భాష ప్రాముఖ్యతను పెంచేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఉత్తర, ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి.

సులువుగా అర్థం చేసుకుంటారు

– సునీత, తెలుగు అధ్యాపకురాలు



తరగతి గదిలో విద్యార్థులకు వ్యవహారిక భాషలో చెబితేనే సక్రమంగా అర్థం చేసుకునే వీలుంటుంది. ఇదే విధానంలో బోధన చేస్తున్నాం. అయితే పాఠ్యపుస్తకాల్లో మాత్రం వ్యవహారిక భాష ఉండటం లేదు. పాఠ్య పుస్తకాల్లోనూ వ్యవహారిక భాష ఉంటేనే గిడుగు రామ్మూర్తి పంతులు ఆశయం నెరవేరినట్లు అవుతుంది.

మాతృభాష అంటే అమ్మతో సమానం

– సౌమ్య, బీఏ ద్వితీయ, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల



మాతృభాష అంటే ఇష్టం. అమ్మతో సమానమైన భాషను నిర్లక్ష్యం చేస్తే అమ్మను నిర్లక్ష్యం చేసినట్లే. భాషాపరమైన సాహిత్యంలో రాణించాలని ముందుకు సాగుతున్నా. బీఏ ప్రథమ సంవత్సరం సెమిస్టర్లలో అన్ని సబ్జెక్టులకంటే తెలుగులోనే అత్యధికంగా మార్కులు వచ్చాయి.

అమలులో నిర్లక్ష్యం వద్దు

– వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త పాలనాధికారి



అధికార భాషగా ఉన్న తెలుగులోనే ఉత్తర, ప్రత్యుత్తరాలు జరగాలి, దీనిపై ఇప్పటికే ఉత్తర్వులు ఉన్నాయి. వీటి అమలు విషయంలో నిర్లక్ష్యం వహించొద్దు. ప్రభుత్వపరంగా పాలనా వ్యవహారాలు వాడుక భాషలో జరిగేలా చూడాల్సిన బాధ్యత అన్ని శాఖలపై ఉంది. ఎక్కడైనా నిర్లక్ష్యం వహించినట్లు కనిపిస్తే చర్యలు తప్పవు.

అదరహో.. బొల్లారం బాలకవులు



ఐడీఏ బొల్లారం జడ్పీ పాఠశాల బాలకవులతో ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, జిన్నారం

సమకాలీన అంశమైనా.. ఇతర ఏ అంశం ఇచ్చినా.. దానిపై కవిత్వం రాయటం ఇక్కడి విద్యార్థుల ప్రత్యేకత. గత ఏడాది ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన తెలుగు విజ్ఞాన పోటీల్లో మొత్తం 100 మందిలో 32 మంది జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం జడ్పీ పాఠశాల విద్యార్థులే కావడం విశేషం. ఈ ఏడాది కూడా విజయ దశమి సందర్భంగా నిర్వహించే పోటీలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం 50 మంది విద్యార్థులు బాలకవులుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు. ఒక్క 6వ తరగతిలోనే 20 మంది బాల కవులు ఉన్నారు. వచ్చే ఐదేళ్లలో 100 మంది బాలకవులను తయారు చేసి జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని ఇక్కడి విద్యార్థులు చెబుతున్నారు. గత ఏడాది 'తెలుగు కవితా వైభవం' అనే సంస్థ జవహర్ బాలభవన్‌లో నిర్వహించిన పోటీల్లో 32 మంది విద్యార్థులు ప్రత్యేకంగా గుర్తింపు పొందారు. వారికి ప్రశంసా పత్రాలు, బాలకవులుగా గుర్తింపు ధ్రువపత్రాలు అందించారు. సమకాలీన అంశాలతో పాటు పర్యావరణం, సామాజిక అంశాలైన బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలపై కవితలు రాస్తారు. పండగలు, సంస్కృతులు, కళలు సందర్భాన్ని బట్టి కవితలు రాస్తూ వీరు గుర్తింపు పొందుతున్నారు. ఒడిశా, బిహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కార్మిక కుటుంబాల చిన్నారులు సైతం తెలుగు మాధ్యమంలో రాణిస్తున్నారు. వారిలో చాలా మంది బాలకవులు ఉండటం మరో విశేషం.

ఏ అంశం ఇచ్చినా..

– సాయికుమార్, 6వ తరగతి



ఏ అంశం ఇచ్చినా.. దానిపై కవిత్వం రాస్తా. ఇలా రాసేలా మా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మేం కూడా ఆసక్తిగా వారు చెప్పిన మెలకువలను పాటిస్తూ.. నిత్యం సాధన చేస్తాం. ఈ ఏడాది బాలకవుల పోటీలకు వెళ్లి అందరి అభినందనలు పొందుతాం.

ప్రశంసతో ఉత్సాహం


– కె జగదేవి, విద్యార్థిని, 9వ తరగతి



గత ఏడాది నిర్వహించిన బాల కవుల పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది. బాలకవిగా గుర్తింపు అంటేనే నూతన ఉత్సాహం వస్తుంది. భవిష్యత్తులో మరిన్ని కవితలు రాస్తా. ఏ అంశం ఇచ్చినా కవిత రాయగలననే నమ్మకం ఉంది.

విద్యార్థుల ఆసక్తి


– శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయుడు



విద్యార్థుల్లో రాణించాలనే తపన ఉంది. స్థానిక సమస్యలు, సమకాలీన అంశాలు.. ఏవి ఇచ్చినా కవిత్వాలు రాస్తున్నారు. గత ఏడాది రెండు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు బాలకవులుగా గుర్తింపు పొందారు. వచ్చే ఐదేళ్లలో 100 మంది పాఠశాల నుంచి బాలకవులుగా రాణిస్తారనే నమ్మకం ఉంది.

చదువు, క్రీడలు, కవిత్వంలో రాణింపు

– మాణిక్‌రెడ్డి, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



మా పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ప్రధానంగా క్రీడలు, ఇతర పోటీలతో పాటు బాల కవులుగా గుర్తింపు పొందుతున్నారు. వారికి కావాల్సిన ప్రోత్సాహకాన్ని అందిస్తున్నాం. ఇటు చదువులు అటు ఇతర రంగాల్లో ప్రతిభ చూపి గుర్తింపు తేవడం చాలా ఆనందంగా ఉంది.

కోడెకల్ పాఠశాల.. కవిత్వానికి కార్యశాల


న్యూస్‌టుడే, జోగిపేట టౌన్

విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడానికి ఒక్కొక్కరిది ఒక్కో శైలి. కొందరు ఆటల ద్వారా మరికొందరు ఉపన్యాస, వ్యాసరచనల పోటీల ద్వారా గుర్తింపు పొందుతారు. విద్యార్థులు కవితా రచనల్లో రాణించేలా కృషి చేస్తున్నారు ఓ ఉపాధ్యాయుడు.. ఆయనే జోగిపేట పట్టణానికి చెందిన ప్రసన్నకుమారాచారి. జోగిపేట మండల పరిధిలోని కోడెకల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అక్కడి విద్యార్థులు కవితలు సొంతంగా రాసేలా ప్రోత్సహిస్తున్నారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు 'బాలకవులు'గా గుర్తింపు పొందారు. వాట్సాప్ వేదికగా మేక రవీంద్ర నిర్వహిస్తున్న తెలుగు రచనల పోటీల్లోనూ ప్రతిభ చూపారు. వీరితో పాటు మరో 20 మంది విద్యార్థులు కవితలు రాసేలా శిక్షణ ఇస్తున్నారు. ఇటీవలే బాలకవులుగా గుర్తింపు పొందిన విద్యార్థులను 'తెలుగు కవితా వైభవం' అనే సంస్థ ఘనంగా సన్మానించింది.




ప్రశంసాపత్రాలతో సాధించిన బాలకవులతో ఉపాధ్యాయుడు

జిల్లాలో 200 మంది వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారితో 'న్యూస్‌టుడే' సర్వే నిర్వహించింది. వివరాలివి..



ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులతో 'న్యూస్‌టుడే' గద్య భాగాన్ని చూడకుండా రాయించింది. ఫలితం ఇలా ఉంది.



భాషాభివృద్ధికి సాహితీ సంస్థ కృషి

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

జిల్లాలో మెతుకుసీమ సాహితీ సంస్థ సాహిత్య సేవలకు పెట్టింది పేరు.. సంగారెడ్డి ప్రాంతంలో సాహితీవేత్తలకు సరైన గుర్తింపు లభించడం లేదని గుర్తించారు. ఇక్కడ కవులకు గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో సంగారెడ్డికి చెందిన పూసల లింగాగౌడ్, అవుసుల భానుప్రకాష్ ఈ సంస్థను ప్రారంభించారు. 2013 సంవత్సరంలో జిల్లాలో ఉన్న కవులు.. సాంస్కృతిక సేవలకు ఒకే తాటిపైకి వచ్చి.. కార్యక్రమాలను నిర్వహించడం ఆరంభించారు. అప్పటి నుంచి ప్రత్యేక దినాల నిర్వహణ, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, అష్టావధానాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ.. సాహితీ ప్రియుల మన్ననలు పొందుతున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 'మెతుకుసీమ- కవన సీమ' సంచికను తీసుకువచ్చారు. దేశభక్తిని జాగృతం చేసేందుకు సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్ ఆధ్వర్యంలో 'భారత్‌మాతాకీ జై' సంచికను తీసుకువచ్చారు. మరో సభ్యుడు మహ్మద్ షరీఫ్ రచించిన 'పద సంచిక'ను కసిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



వార్షిక సభలో కసిరెడ్డి వెంకటరెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

సాయిలు, కృష్ణ వంటి కవుల రచనలను కూడా ప్రచురించి ప్రోత్సహించారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సెమినార్లు, కవతా సదస్సులు నిర్వహిస్తున్నారు.

ప్రతి మదిలో ఒదిగి..



అమ్మ పిలుపు లాంటి అనురాగం
కమ్మనైన గుమ్మపాల తీయదనం
ఆలోచనలకి మాటలను కూర్చి
భావాలకు భాషనిచ్చి
పలుకులతో తేనె లొలికించి
విశ్వవ్యాప్తముగా ఎదిగి
ప్రతి మదిలో ఒదిగి నిలిచిన
నా తెలుగు భాషా..
నీవు సహస్రమానం భవతి..

– శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, ఉపాధ్యాయుడు, డాకూర్

తేనెలూరు మకరందపు చెలిమ




మాతృభాష మధురిమ
సరాగాల సరిగమ
సకల కళల సుధామ
తెలుగు భాష మధురిమ
తేనెలూరు మకరందపు చెలిమ
మాతృత్వపు బంధమున్న ప్రేమ గరిమ
వాగ్దేవి నుదుట దిద్దిన జ్యోత్స్న కిరణ కుంకుమ
వెలుగు జిలుగుల తెలుగు భాష మధురిమ

– వేముల సత్యనారాయణ, తెలుగు పండిత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుమ్మడిదల

అన్ని దశల్లోనూ 'తెలుగు' తప్పనిసరి

- తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి

న్యూస్‌టుడే, సిద్దిపేట



'తెలుగు...! కమ్మనైన భాష.. తీయదనం, మధురత్వం దీని సొంతం. హృదయాన్ని ఆవిష్కరిస్తుంది. అంతటి మహత్తరశక్తి దీనికుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో దీనికి ఎదురవుతున్న సవాళ్లను తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు, పండితులు, కవులు, రచయితలు, భాషాభిమానులు చైతన్యపూరితంగా వ్యవహరించి అధిగమించాల్సిన అవసరం ఉంది' అంటున్నారు సిద్దిపేట బిడ్డ, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ డాక్టరు నందిని సిధారెడ్డి. తెలుగు భాషా దినోత్సవ నేపథ్యంలో ఆయన 'న్యూస్‌టుడే'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

'మాధ్యమం' ప్రామాణికం కాదు

మాధ్యమం, భాష... ఉద్యోగాల సాధనకు ప్రామాణికం కాదు. ఇవి ఉద్యోగాలను సృష్టించలేవు. ఉద్యోగాలు పొందేందుకు నైపుణ్యం, ప్రతిభ మాత్రమే ప్రామాణికం. అయినా ప్రపంచీకరణ నేపథ్యంలో తల్లిదండ్రులు ఈ సత్యాన్ని విస్మరించి, పిల్లలను ఆంగ్లమాధ్యమంలో చదివించడానికి మొగ్గు చూపుతున్నారు. నైపుణ్యం, ప్రతిభ సాధనకు భాషకు లంకె లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన వారెందరో ఉద్యోగాలు రాక ఖాళీగా తిరుగుతున్నారు. తెలుగు మాధ్యమంలో చదివి ఉన్నత స్థాయికి చేరినవారు కోకొల్లలు. ఈ సత్యాన్ని ప్రజలు గుర్తించడం లేదు. ఫలితంగానే ఆంగ్ల మాధ్యమ విద్యాసంస్థలు క్రమంగా పెరుగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు ఇదే పంథా అనుసరిస్తున్నాయి. 'తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్యమ విద్యను కోరుకుంటున్నపుడు వారి కోరికను మన్నించాలనే ధోరణితో ప్రభుత్వాలు దానికి పెద్ద పీట వేస్తున్నాయి... మారింది ప్రజలే కానీ, ప్రభుత్వం కాదు.' మారిన పరిస్థితుల నేపథ్యంలో ఆంగ్లమాధ్యమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు జై కొట్టడం అనివార్యంగా మారింది. దీన్ని కాదనలేం. అయినా మాతృభాష తెలుగును కలకాలం బతికించుకోవాల్సిన అవసరం, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకే ప్రతి దశలోనూ ఏ మాధ్యమంలో చదివే విద్యకైనా తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా ఒక అంశంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సాంకేతిక మొదలుకొని స్నాతకోత్సవ విద్య వరకు అమలు చేయాలి. విద్యార్థులు 'తప్పనిసరి' అన్న భావనతో కాకుండా ఇష్టం, మమకారంతో ఈ భాషను అధ్యయనం చేయాలి.


తినొచ్చు.. సైకిలూ తొక్కొచ్చు!

నగరంలో భిన్న పోకడలు

వైవిధ్యానికి ప్రాధాన్యమిస్తోన్న ఆహారశాలలు



సాధారణంగా ఏదైనా ఆహారశాలకు వెళితే ఏం చేస్తాం. మనం సూచించిన పదార్థాలు తెచ్చేవరకు కాలక్షేపం కోసం కాసేపు కబుర్లు చెప్పుకుంటాం. మరింత సమయం పడుతుందనుకుంటే పజిల్స్ ఆడుకుంటాం. కానీ సైకిల్ గురించి కూడా తెలుసుకోవచ్చు అంటోంది ఓ కేఫ్. అంతేకాదు వడ్డించేవరకు అలా తొక్కుకుంటూ రావొచ్చు. అద్దెకు తీసుకోవచ్చు.. నచ్చితే అక్కడే సైకిల్ కొనుక్కోవచ్చు.



ఈనాడు, హైదరాబాద్

నగరవాసుల అభిరుచులకు తగ్గట్టుగా స్థానిక, దేశీ, విదేశీ రుచులను అందించేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఆహారశాలలు వెలుస్తున్నాయి. ఇటీవల కాలంలో పలు సంస్థలు తమ శాఖలను హైదరాబాద్‌లో ప్రారంభించాయి. రుచులతో పాటు సరికొత్త పోకడలను తీసుకొస్తున్నాయి. దేశంలో చెన్నైలో మొదటగా ప్రారంభమైన సిక్లో కేఫ్.. గత ఏడాది ఆఖరులో నగరంలోనూ ఏర్పాటైంది. రుచుల విందుతో పాటు సైక్లింగ్‌పై అవగాహన కల్పిస్తోంది.

అలంకరణ ప్రత్యేకం

ఈ ఆహారశాలలో మిగతా వాటికి భిన్నంగా అలంకరణ మొత్తం సైకిల్ చుట్టూనే తిరుగుతుంది. లోపల అడుగు పెట్టిన దగ్గర్నుంచి సైకిల్ విశేషాలే అడుగడుగున కన్పిస్తుంటాయి. సైక్లింగ్ గురించి మనకు తెలియని చాలా సంగతులను బంజారాహిల్స్‌లోని ఆ సంస్థలో విందు ఆరగిస్తూ తెలుసుకోవచ్చు.


వారికి అడ్డా

ఆరోగ్యం, సరదా కోసం సైకిల్ తొక్కడం మొదలెట్టినా ప్రొఫెషనల్‌గా తీసుకునేవాళ్లూ ఉన్నారు. ఇలాంటి వారికి సమాచారం, ఇప్పటికే అలాంటి పోటీల్లో పాల్గొన్నవారి అనుభవాలు ఎంతో అవసరం. ఈ రెండింటికి వేదికగానూ ఉంటూ సైక్లిస్టులు మరింత నైపుణ్యంగా రాణించేందుకు ఉపకరిస్తుండడం విశేషం. వారం వారం అంతా కలిసి రైడ్స్‌కు వెళ్లేందుకు వేదికగానూ మారింది.

ఎన్నెన్నో..

సైకిళ్ల గురించి.. కొత్తగా వస్తున్న వాటి ధరలు వింటే ఆశ్చర్యపోక తప్పదు. వాటి ధరలు ద్విచక్రవాహనాలు, కార్లతో పోటీపడుతున్నాయి. దేశీయ మోడల్స్‌తో పాటు విదేశీ రకాలు మార్కెట్‌లోకి వచ్చాయి. రూ.10వేల నుంచి రూ.2.97 లక్షల వరకు పలుకుతున్నాయి. రూ.3లక్షలా అని నోరెళ్లబెడితే రూ.5 లక్షలవీ ఆర్డర్‌పై తెప్పిస్తామంటున్నారు. ఉపయోగించే సాంకేతికత, సామగ్రిని బట్టి సైకిళ్లలోనూ హైఎండ్ మోడల్స్ ఉన్నాయి. ఇవన్నీ కేఫ్‌లో చూడొచ్చు. ఇక అందరూ ఖరీదైన సైకిళ్లను కొనలేకపోవచ్చు. అలాగని వాటిపై ఆశ వదులుకోనక్కర్లేదు.. గంట, రోజు, నెలకు అద్దెకు తీసుకుని ముచ్చట తీర్చుకోవచ్చు. ఖరీదైన సైకిళ్లు కాబట్టి అద్దెలు కొంచెం ఎక్కువే.

అవగాహన పెరుగుతోంది



- అశీష్ తడాని, సీఈవో, సిక్లో కేఫ్

నగరంలో సైక్లింగ్‌పై అవగాహన పెరుగుతోంది. సిటీ వాసులు తరచూ రైడ్స్‌కు వెళుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో ఇంకా విస్తృతమవుతుంది. ఈ దృష్ట్యా ఔత్సాహిక సైక్లిస్టుల కోసం సిక్లో కేఫ్ ఏర్పాటు చేశాం. నిజానికి ఇది ఆహారశాల. కోరుకునే రుచులను వడ్డించడంతో పాటు సైకిల్‌కు సంబంధించిన సమస్త సమాచారం, కొత్త మోడళ్ల వివరాలన్నీ లభిస్తాయి.



వచ్చేదెంత.. పోయేదెంత!

● సరఫరా నష్టాలపై జలమండలి దృష్టి

● డాకెట్ ఆధారంగా పక్కాగా నీటి ఆడిట్

ఇదీ లెక్క...
నగరంలో నల్లాలు 9.65 లక్షలు
సరఫరా చేస్తున్న రోజూ నీళ్లు 420 మిలియన్ గ్యాలన్లు
రోజూ సరఫరా నష్టాలు 40 శాతం

ఈనాడు, హైదరాబాద్: నగరంలో జరుగుతున్న నీటి సరఫరా నష్టాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని జలమండలి భావిస్తోంది. సరఫరా చేస్తున్న నీటిలో దాదాపు 60 శాతం నీటికి మాత్రమే బిల్లులు వసూలు అవుతున్నాయి. మిగతా 40 శాతం నీళ్లకు అసలు లెక్కలే ఉండటం లేదు. ఏళ్లుగా ఇదే తీరు నెలకొంది. ఫలితంగా జలమండలి భారీ స్థాయిలో నష్టాలను మూటగట్టుకుంటోంది. ఈ ప్రభావం అభివృద్ధి ప్రాజెక్టులో పడుతోంది. ముఖ్యంగా లీకేజీలు, అక్రమ నల్లాలు ఈ పరిస్థితి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో సరఫరా నష్టాల గుట్టు విప్పేందుకు జలమండలి సిద్ధమవుతోంది. ప్రతి డాకెట్ పరిధిలో పూర్తి స్థాయి నీటి ఆడిట్ చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధిత మేనేజరుకు పూర్తి బాధ్యత అప్పగించనున్నారు.

నగరంలో రోజు 420 మిలియన్ గ్యాలన్ల వరకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందులో 168 ఎంజీడీలకు(40 శాతం) నీటికి అసలు లెక్కలు ఉండటం లేదు. దాదాపు 1,200 కిలోమీటర్ల వరకు పాత సరఫరా వ్యవస్థ కారణంగా ఎక్కడ పడితే అక్కడ లీకేజీలు ఏర్పడుతున్నాయి. అక్రమ నల్లాలు కూడా బోర్డు నష్టాలకు ప్రధాన కారణమే. దీంతో నెలకు రూ.20-30 కోట్ల వరకు రెవెన్యూ నష్టాలను జలమండలి మూటగట్టుకుంటోంది. ఇందులో పది శాతం నష్టాలు తగ్గించిన సరే రూ.10 కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలనేది తాజా నిర్ణయం

ప్రత్యేక మీటర్ల ఏర్పాటు.. నగరంలో మొత్తం 9.6 లక్షల నల్లాలు ఉన్నాయి. 3-4 వేల నల్లాలను ఒక్కో డాకెట్‌గా విభజించారు. ప్రస్తుతం దాని ప్రకారమే నీటి బిల్లులు కూడా వసూలు చేస్తున్నారు. ఇక నుంచి ఈ డాకెట్లపై పూర్తిగా దృష్టి సారించనున్నారు. ఒక్కో డాకెట్‌లో సరఫరా చేసే నీళ్లు. ..వసూలు అవుతున్న బిల్లులు ఎంత? అనేది ఆరా తీయనున్నారు. ఉదాహరణకు పాతబస్తీలోని పలు డివిజన్‌లో 50-70 శాతం వరకు నష్టాలు ఏర్పడుతున్నాయి. ఇక పూర్తి స్థాయిలో అక్కడ ఆరా తీయనున్నారు. ఇందుకు ప్రత్యేక మీటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేనున్నారు. ప్రతి సర్వీసు రిజర్వాయర్ల వద్ద అవుట్‌లెట్ సమీపంలో ఆటోమేటిక్ మీటర్లను ఏర్పాటు చేస్తారు. దీంతో ఆయా ప్రాంతంలో ఎంత నీళ్లు రోజూ సరఫరా చేస్తున్నారనేది తెలుస్తుంది. నెల వారీ ఎంత నీళ్లకు బిల్లులు వసూలు అవుతున్నాయో కూడా ఆరా తీస్తారు. ఈ రెండింటి మధ్య తేడాను బేరీజు వేసి ఎక్కడ నష్టం జరుగుతుందో గురిస్తారు. అవసరమైతే ఆ ప్రాంతంలో ఇంటింటి సర్వే చేసి అక్రమ నల్లాలు, లీకేజీలు ఉన్నాయా? అనే విషయాన్ని ఆరా తీస్తారు. తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.

అటవీ బాట




అమ్రాబాద్‌కు మూషిక జింకలు

జింకలందు రకాలు వేరయా అన్నట్లుగా హైదరాబాద్ నగరంలోని నెహ్రూ జూ పార్కులో అనేకం కనువిందు చేస్తుంటాయి. కృష్ణ జింకలు, సాంబార్, హగ్ డీర్, బార్కింగ్‌డీర్, థామన్‌డీర్, చౌసింగా తదితర జాతులు ఉన్నాయి. మూషిక జింకలకైతే కొదవే లేదు. ఒకటి రెండు కాదు దాదాపు 200కు పైగా ఉన్నాయి.. 2010లో మూషిక జాతి జింకల సంతానోత్పత్తి కేంద్రం(మౌస్ డీర్ బ్రీడింగ్)గా ఈ జూపార్కును కేంద్ర జంతు సంరక్షణ సంస్థ(సీజడ్‌ఏ) గుర్తించింది. తొలుత రెండు మగ, మరో నాలుగు ఆడ మూషిక జింకలను ఈ కేంద్రానికి రప్పించారు. ఇవి తమ సంతతిని ఇబ్బడిముబ్బడిగా పెంచాయి. వీటిని జంతుమార్పిడి విధానంలో భాగంగా ఇతర జూపార్కులకు పంపించి కొత్త జంతువులను అధికారులు తెప్పించిన సందర్భాలున్నాయి. అయిదారేళ్ల వరకు జీవించే మూషిక జింకలు ఆరునెలల లోపు సంతానోత్పత్తి దశకు చేరకుంటాయి. వీటి ఆహారం పచ్చగడ్డి. ప్రస్తుతం ఇక్కడ ఉన్నవాటిలో కొన్నింటిని మహబూబ్‌నగర్ జిల్లా శివారు అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో వదిలిపెట్టాలని నిర్ణయించారు.. అటవీశాఖ అధికారుల సూచనల మేరకు త్వరలో వాటిని వదిలేందుకు సన్నాహాలు పూర్తిచేస్తున్నారు.

విచిత్ర స్నేహా బంధం

నెహ్రూ జూపార్కులో జంతువుల విచిత్ర స్నేహ బంధం కూడా ముచ్చట గొలుపుతుంటుంది. ఇక్కడ చుక్కల జింకలు(స్పొటెడ్‌డీర్) విస్తృతంగా ఉన్నాయి. ఎన్‌క్లోజర్లలోనే కాదు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తుంటాయి. వీటిలోని కొన్ని ధైర్యంగా పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దా కనిపిస్తుంటాయి. తమ పక్కన చెంగు చెంగున గంతులు వేసే వీటిని మగ సింహాలు ఏమీ అనవు. ఆడ సింహాలు మాత్రం వేటలో తమ పోకడను మానుకోకుండా జింకల మందను తరుముతుంటాయి. **–చార్మినార్, న్యూస్‌టుడే**



అదిగదిగో కొత్త ఉదయం



- దారి తప్పకుండా విద్యార్థులకు చేయూత
- రాచకొండ పోలీసుల 'నయా సవేరా'
- అమృత ఫౌండేషన్ కౌన్సెలింగ్ మంత్రం


ఈనాడు, హైదరాబాద్

ఉడుకు రక్తం.. తలచుకుంటే ఏదైనా సాధించొచ్చు.. కఠిన లక్ష్యాలను సైతం సుసాధ్యం చేయొచ్చు. కొండలను పిండి చేయొచ్చు. అయితే ఇదంతా సన్మార్గానికి ఉపయోగించు కుంటేనే సుమా. తమ తెలివిని, పరిజ్ఞానాన్ని ఏమాత్రం తప్పుడు మార్గాలకు ఉపయోగించినా భవిష్యత్తు అంధకారమే. తెలిసో తెలియకో ఎవరైనా దారి తప్పినా తిరిగి వారిని మనిషిగా మార్చడం అవసరం. అది సకాలంలో జరగకపోతే బతుకు అగమ్యగోచరంలో పడుతుంది. అందుకే రాచకొండ పోలీసులు ఈ విషయంలో ప్రత్యేక చొరవతో ప్రణాళిక రూపొందించారు. అందుకు అమృత ఫౌండేషన్ నిర్వాహకులు తగిన సహకారం అందిస్తున్నారు. ఆ బృహత్ కార్యమే 'నయా సవేరా'. కొత్త ఉదయం అనే అర్థమిచ్చే ఈ కార్యక్రమానికి ఇటీవలే బీజం పడింది.

మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలు, జూదం, క్రికెట్ బెట్టింగ్.. యువతను ఎక్కువగా ఆకర్షించే విష వలయాలివి. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు వీటి బారిన పడేందుకు అవకాశాలు ఎక్కువ. ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి ఇటీవల పరిణామాలు. అందుకే నగర శివార్లలోని ఇంజినీరింగ్ కళాశాలలపై దృష్టి సారించారు రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్. నయా సవేరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, ఘట్‌కేసర్.. తదితర ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. మాదకద్రవ్యాలతో పాటు ఇతర చెడు వ్యసనాలకు ఏదైనా కళాశాల విద్యార్థులు బానిసలుగా మారినట్లు తమ దృష్టికి వచ్చినా.. ఆ తరహా కేసుల్లో ఇరుక్కున్నా ఆయా విద్యాలయాల్లో అవగాహన సదస్సులు జరపాలని నిర్ణయించారు. ఇందుకోసం అమృత ఫౌండేషన్ సహకారం తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కళాశాలల్లో ఫౌండేషన్ నిర్వాహకురాలు దేవికారాణి ఆధ్వర్యంలో చైతన్యం కల్పిస్తారు. వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సమాజంలో ఎదురయ్యే అవమానాల గురించి వివరిస్తారు. అనంతరం ఆయా విద్యార్థుల కుటుంబసభ్యులను పిలిచి.. వారి సమక్షంలోనే కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. తద్వారా విద్యార్థుల్లో కనువిప్పు కలిగేందుకు ఆస్కారముంటుందని భావిస్తున్నారు. ఒకవేళ విద్యార్థులు అప్పటికే బానిసలైతే వారిని పునరావాస కేంద్రాల్లో చేర్పించేందుకు సహకారం అందిస్తారు. వారిని తిరిగి మామూలు మనుషులను చేసి.. జీవితాల్లో కొత్త వెలుగుల్ని నింపడమే నయా సవేరా లక్ష్యమని మహేశ్ భగవత్ తెలిపారు



అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు



మాట్లాడుతున్న సీపీ మహేశ్ భగవత్

> **దారి తప్పిన విద్యార్థులను ఎంత త్వరగా గుర్తిస్తే.. తిరిగి సన్మార్గంలో నడిపించే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయన్నది అమృత ఫౌండేషన్ నిర్వాహకురాలు దేవికారాణి మాట. ఈ విషయంలో తల్లిదండ్రులతోపాటు కళాశాలల నిర్వాహకులదే కీలక పాత్ర అని చెబుతున్నారు.**

గుర్తించడమే కీలకం

దుర్వ్యసనాలకు బానిసలైన వారిని గుర్తించడమే నయా సవేరా కార్యక్రమంలో కీలకం. ఇందుకోసం ఇటీవలే కమిషనరేట్ పరిధిలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాల్సిన బాధ్యత గురించి వివరించారు. అకడమిక్ విషయాలపై తరచూ ఆరా తీస్తుండడంతో పాటు నడవడికను గమనిస్తూనే వసతిగృహాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా డబ్బులు ఖర్చు చేసే విద్యార్థుల వైఖరిని గమనిస్తూ తల్లిదండ్రులను హెచ్చరించేలా కార్యాచరణ అమలు చేయబోతున్నారు. ఇప్పటికే నాలుగు కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించగా. రాబోయే రోజుల్లో అన్నిచోట్ల జరిపేలా ప్రణాళికలు రూపొందించారు.

'టిమ్' ఆగిందా.. ఖాళీగా వెళ్లాల్సిందే!

ఇదీ నగర బస్సు పరిస్థితి ★ ఆర్టీసీలో ముద్రిత టిక్కెట్లు కరవు

ఈనాడు - హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. పాతవాటికి స్వస్తి చెప్పాలి. ఇలాగే ఆర్టీసీ కూడా ఆలోచించింది. ఆ క్రమంలోనే ముద్రిత టిక్కెట్ల బంచ్‌తో కేజీన్నర బరువుండే ఇనుప, అల్యూమినియం క్యారేజీని పక్కన పెట్టించి.. కండక్టర్లకు టిమ్ (టిక్కెట్ ఇష్యూ మిషన్ల)లను అందించింది. అయితే టిమ్ యంత్రానికి ఛార్జింగ్ అయిపోయినా.. మరే ఇతర సాంకేతిక సమస్యలతో కండక్టర్లు ఇబ్బంది పడకూడదని.. ముద్రిత టిక్కెట్లతో కూడిన బంచ్‌ను కూడా ముందుజాగ్రత్తగా అందజేస్తుంది. అయితే ఇప్పుడు ఆర్టీసీలో ముద్రిత టిక్కెట్లు అయిపోయాయి. రూ.1 నుంచి రూ.20 వరకూ వివిధ రకాల డినామినేషన్లతో 20 రకాల టిక్కెట్లు ఉండాల్సినచోట ఇప్పుడు ఒకటి రెండు రకాల ధరల టిక్కెట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో కండక్టర్లు అవస్థలు పడుతున్నారు. బస్సును ఆపేస్తున్నారు.



మూడు రకాల టిక్కెట్లు వచ్చినా..

ఆర్టీసీలో రూపాయి నుంచి రూ.20 వరకు ఉండాల్సిన డినామినేషన్లు ఇప్పుడు నాలుగైదు రకాల వరకే పరిమితమవుతున్నాయి. దీంతో దూరానికి సరిపడా టిక్కెట్లు ఇవ్వడం ఇబ్బందిగా మారుతోందని పలువురు కండక్టర్లు అంటున్నారు. ఉదాహరణకు ఆర్డినరీ బస్సు కనీస టిక్కెట్ రూ.7 ఉండగా రెండు మూడు స్టాపులు దాటిన తర్వాత రూ.13 టిక్కెట్ ఇవ్వాలంటే ఇబ్బందిగా మారుతోందంటున్నారు. ఇటీవల మరీ ఇబ్బందిగా మారడంతో మరో రెండు, మూడు రకాల ముద్రిత టిక్కెట్లను అందుబాటులోకి తెచ్చారు. అయినా ముద్రిత టిక్కెట్ల జారీ చేయడంలో ఇబ్బందిగా ఉంది.

టిమ్ లేకుంటే భారీ నష్టం

ఉదాహరణకు పటాన్‌చెరు డిపో బస్సు హయత్‌నగర్‌కు వెళ్లిందనుకుందాం. అక్కడ టిమ్‌లో సాంకేతిక సమస్య వచ్చింది. అంతే అక్కడ నుంచి బస్సు ఖాళీగా డిపో వెళ్లాల్సిందే. లేదంటే హయత్‌నగర్ నుంచి పటాన్ చెరువు వెళ్లాల్సిన ఇంకో బస్సుకు సంబంధించిన టిమ్ మిషన్‌తో టిక్కెట్లు.. నేరుగా పటాన్‌చెరువుకు చేరుకునే విధంగా ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మధ్యలో మరెక్కడా బస్సు ఆపకూడదు. అయితే ఇలా నగరం ఆ శివారు నుంచి ఈ శివారుకు బస్సులు నడుపుతున్నప్పుడు మరీ ఖాళీగా పంపలేక సర్దుబాటు చేస్తున్నారు. డిపోలకు దగ్గరలో బస్సులుంటే.. మరెక్కడా టిక్కెట్ తీసుకోకుండా ఖాళీగా బస్సులను తీసుకురావాల్సిన పరిస్థితి.

రెండు టిమ్‌లైనా.. ఏటీఎం పెడితే సరి..

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత ముద్రిత టిక్కెట్లకు కొన్ని డిపోలు పూర్తిగా తిలోదకాలిచ్చాయి. ఇది మంచి పరిణామమే. ముద్రిత టిక్కెట్లతో బస్సుల్లో అనేక టిక్కెట్లు పడేసేవారు. ఇప్పుడు టిమ్‌లో ఒకే ఒక్క టిక్కెట్ ఇచ్చేస్తున్నారు. దీంతో రకరకాల టిక్కెట్లు ఇప్పుడు బస్సుల్లో కనిపించడంలేదు. కానీ టిమ్ పాడైతేనే ఇబ్బంది వస్తోంది. ఎంత దూరం నుంచి అయినా ఆ బస్సు ఖాళీగా వస్తుండటంతో ఇంధన వ్యయం, సిబ్బంది జీతాలను లెక్క వేస్తే రోజుకు రూ.వేలల్లో నష్టం ఉంటుంది. ఇలాంటి తరుణంలో రెండో టిమ్ ఇవ్వడం, లేదా ఏటీఎం కార్డు స్వైప్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తే ప్రయాణికులు ఇబ్బంది పడరు. కానీ అలాంటిదేమీ జరిగే అవకాశం కనిపించడం లేదు.



నిమజ్జన వ్యర్థాలపై... మహా నజర్

- తొలగించేందుకు హెచ్‌ఎండీఏ కార్యాచరణ
- సాగర్ వద్ద 1,500 మంది కూలీలు.. యంత్రాలు

ఈనాడు, హైదరాబాద్

వినాయక నిమజ్జనానికి ముందే హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) అప్రమత్తమయింది.. హుస్సేన్‌సాగర్‌పై దృష్టి పెట్టింది. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా ఏర్పాట్లు చేశారు. వందలాది మంది కూలీలు, అత్యాధునిక యంత్రాల సాయంతో మూడో రోజు నుంచే రంగంలోకి దిగి పని షురూ చేశారు. చవితి ఉత్సవాల్లో ముఖ్యమైన నిమజ్జన ఘట్టం ఎక్కువగా సందడి హుస్సేన్‌సాగర్ వద్దే ఉంటుంది. ఖైరతాబాద్ మహాగణపతి మొదలు బాలాపూర్ గణనాథుడు సహా సుమారు 50 వేలకు పైగా విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేస్తారు. వ్యర్థాలు సాగర్‌లో పేరుకుంటాయి. హుస్సేన్‌సాగర్ ఇప్పుడిప్పుడే కాలుష్య కోరల్లో నుంచి బయట పడుతోంది. ఈ నేపథ్యంలోనే హెచ్‌ఎండీఏ చర్యలు తీసుకుంటోంది.

మూడో రోజు(ఆదివారం) నుంచే నిమజ్జన సందడి మొదలయింది. వ్యర్థాలను తొలగించే .బాధ్యతను టెండర్ ప్రక్రియ ద్వారా గుత్తేదారుకు హెచ్‌ఎండీఏ అప్పగించింది. ఈ ప్రక్రియలో 1,500 మంది కూలీలు.. 134 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటారు. జేసీబీలు, టిప్పర్లను ఎన్టీఆర్ మార్గ్‌లోని ఒకటి నుంచి ఎనిమిది నిమజ్జన వేదికల వద్ద మోహరించనున్నారు. ఇవేకాకుండా అత్యాధునిక యంత్రాలైన లాంగ్ బూమ్ ఎక్స్‌వేటర్, ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టర్ కమ్ స్కిమ్మర్, ఫ్లోటింగ్ బార్జ్ మౌంటెడ్ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు తొలగించనున్నారు. ఎక్స్‌వేటర్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వ్యర్థాలతో పాటు ఇనుము తదితరాలను ఒడ్డుకు చేరుస్తాయి. ఇక ట్రాష్ కలెక్టర్ పూజ సామగ్రి, నీటిపై తేలియాడే వ్యర్థాల పని పడుతుంది. ఒడ్డుకు చేర్చిన వ్యర్థాలను జేసీబీలు టిప్పర్లలోకి చేరుస్తాయి. లోయర్ ట్యాంక్ బండ్‌లో ఉన్న జీహెచ్‌ఎంసీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు.. అక్కడి నుంచి జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా వీలైనంత తొందరగా పనులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు. పదకొండో రోజు తర్వాత పనుల్ని మరింత వేగిరం చేయనున్నారు.

తగ్గొచ్చు... గతంతో పోలిస్తే వ్యర్థాల పరిమాణం తగ్గే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. నగరవాసుల్లో పర్యావరణంపై అవగాహన పెరిగింది. చాలా చోట్ల మట్టి గణపతుల్ని ప్రతిష్ఠించారు. ఎత్తులో పరిమితుల్ని పాటించారు. ట్యాంక్ బండ్‌పై కాకుండా స్థానికంగా ఉండే చెరువులు, కుంటల్లోనే నిమజ్జనం చేసే అవకాశముందని భావిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ప్రత్యేక నిమజ్జన కోనేరులను సిద్ధం చేసింది. గతంలోనూ 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలు వెలువడే అవకాశముందని అధికారులు అంచనా వేసి.. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. చివరి రోజు వరకు 2,181 మెట్రిక్ టన్నులే తొలగించారు. ఈసారి ఆ పరిమాణం ఇంకా తగ్గుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

సంవత్సరం	తొలగించిన వ్యర్థాలు (మె.టన్నుల్లో)	వ్యయం (రూ.లక్షల్లో)
2013	3,723	16.21
2014	3,740	22.00
2015	4,250	25.00
2016	2,181	19.50

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,

  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ▪ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled

but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- ☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)
- ☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)
- ☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity

gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

Send your feedback to
pratibhadesk@eenadu.net

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
– భర్తృహరి

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం



ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...

బిట్టు: ఎందుకు?

కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...

బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.

కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!



టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?

రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

చిలిపి ప్రశ్న



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు


ఎవరు భిన్నం?



a



b



c

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- **షేక్ బికారి,** హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- **ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,** హైదరాబాద్

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం తగదు


మాట్లాడుతున్న మహేష్‌రామ్

నారాయణఖేడ్, న్యూస్‌టుడే: నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడటం సరికాదని నిరుద్యోగ ఐకాస రాష్ట్రప్రధానకార్యదర్శి ఇస్తారి మహేష్‌రామ్ అన్నారు. సోమవారం ఖేడ్‌లో నిర్వహించిన సంఘ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా డీఎస్సీ రేపు, మాపంటూ ప్రకటనలు చేస్తూ ఇంతవరకు నోటిఫికేషన్ వెలువరించకపోవడంవల్లే ఖేడ్‌కు చెందిన రామకృష్ణ మనోవేదనతో మృతిచెందాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా నిరుద్యోగుల మరణాలు ఆగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన విద్యార్థులు, నిరుద్యోగులనే ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. రామకృష్ణ కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం అందించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక ముందు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. సంఘ జిల్లా ఛైర్మన్ అశోక్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షులు నాయికోటిఅమేర్, ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు దత్తురెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్లై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

(SVBC) ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

రైతేరాజు

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. సోయా చిక్కుడును నష్టపరుస్తున్న పొగాకు లద్దెపురుగు - నివారణ
2. పాల నాణ్యత పెంచే చర్యలు
3. క్యాబేజి సాగు వివరాలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

ఈటీవీ తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. 'మన ఇల్లు - మన కూరగాయలు' పథకం అమలు రాయితీపై కమిషనర్‌తో ముఖాముఖి
2. పంటలకు పునరుజ్జీవం పోసిన వర్షాలు ఊరట చెందుతున్న ఖరీఫ్ సాగుదారులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.


కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, మంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

- ★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.
- ★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.
- ★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మరుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.
- ★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.
- ★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

'గణిత'ంలో ఖేడ్ విద్యార్థుల ప్రథమ స్థానం


సిర్గాపూర్ పాఠశాల విద్యార్థులను అభినందించిన డీఈవో విజయకుమారి


విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా పాలనాధికారి

నారాయణఖేడ్ రూరల్: జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీల్లో ఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం సంగారెడ్డిలో జరిగిన ఈ పోటీల్లో మూడు రెవెన్యూ డివిజన్ లోని ఆరు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఖేడ్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులు హరిశ్చంద్ర ప్రసాద్, పల్లవి, వంశీవర్ధన్, సతీష్‌లను జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ అభినందించారని గణిత ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, గణిత ఉపాధ్యాయుడిని అభినందించారు.

అయిదున నగదు ప్రదానం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో 6,7 తరగతులు చదివే విద్యార్థులకు సోమవారం పాత బస్టాండ్ వద్ద ఉన్న జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జడ్పీహెచ్‌ఎస్, నారాయణఖేడ్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి రూ.10 వేలు, ద్వితీయ స్థానం ఎం.శైలజ, కె.రేఖ, ఎం.స్రవంతి, జి.కల్యాణి (జడ్పీహెచ్‌ఎస్, డాకూరు, అందోలు)కు రూ.6 వేలు, జడ్పీహెచ్‌ఎస్, సిర్గాపూర్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలువడంతో రూ.4 వేలు ప్రకటించారు. వీరికి సెప్టెంబరు 5న గురుపూజోత్సవం రోజున జిల్లా పాలనాధికారి చేతుల మీదుగా నగదు బహుమతి అందిస్తామని జిల్లా సైన్స్ అధికారి తెలిపారు.

విద్యార్థులకు అభినందన

కల్హేర్, సిర్గాపూర్: జిల్లాస్థాయిలో విద్యాశాఖ నిర్వహించిన గణిత క్విజ్‌పోటీల్లో సిర్గాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల బృందం మూడోస్థానంలో నిలిచింది. సిర్గాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన మౌనిక, విఠల్, మశ్చేందర్, శివకుమార్ విద్యార్థులు క్విజ్ పోటీల్లో మూడోస్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను డీఈఓ విజయకుమారి ప్రధానోపాధ్యాయుడు గురునాథ్, గణిత ఉపాధ్యాయుడు రహీమ్ అభినందించారు.

'మల్లన్న' హుండీ ఆదాయం రూ.24 లక్షలు

చేర్యాల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామికి హుండీల ద్వారా రూ.24.12 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు తెలిపారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనరు సుధాకర్‌రెడ్డి సమక్షంలో కొమురవెల్లి దేవాలయం ముఖమండపంలో సోమవారం హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన లెక్కింపులో భాగంగా ఆలయంలోని 16 హుండీలను విప్పారు. లెక్కింపు సాయంత్రం వరకు సాగింది. 'మల్లన్న'కు హుండీల ద్వారా రూ.24,12,472లు నగదు, 90.900 గ్రాముల మిశ్రమ బంగారం, 4 కిలోల 880 గ్రాముల మిశ్రమ వెండి, 39 విదేశీ కరెన్సీ నోట్లు ఆదాయంగా వచ్చిందని చెప్పారు. ఇవికాకుండా రూ.33,500 విలువైన రద్దు చేసిన రూ.500, రూ.1,000 నోట్లు హుండీలో వచ్చాయని చెప్పారు. ఈ ఆదాయం కేవలం 52 రోజుల్లో వచ్చిందని ఈవో తెలిపారు. గతంలో జులై 6న హుండీలను తెరచినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రావుల సుదర్శన్, నీల శేఖర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఆర్డీసీ నజర్..!

రహదారుల అభివృద్ధిపై నేడు సమీక్ష

న్యూస్‌టుడే, గజ్వేల్

ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌పై రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ (ఆర్డీసీ) దృష్టి సారించింది. ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే టి.నర్సారెడ్డి ఆర్డీసీ ఛైర్మన్‌గా నియామకమైన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో ప్రగతిని మరింత పరుగుపెట్టించేలా ఇక్కడి రోడ్లను అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు మంగళవారం అధికారులతో సమీక్షించనున్నారు. మూడు లక్షల జనాభా కలిగిన నియోజకవర్గం రాష్ట్ర రాజధానికి చేరువలో ఉండటం.. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ప్రగతిపథంలో పయనిస్తోంది. మరోవైపు నిత్యం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన 73 బస్సులు, ఇతర జిల్లాలకు చెందిన 50 బస్సుల ద్వారా 50 వేల మంది ప్రయాణం చేస్తూ గమ్యాలకు చేరుతున్నారు. ఇవే కాకుండా కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారు. రోడ్లు, భవనాలు (ర.భ)శాఖ పరిధిలో 220 కిలోమీటర్ల రహదారులు ఉండగా.. మూడేళ్లలో రూ.300 కోట్ల వ్యయంతో 170 కిలోమీటర్ల మేర విస్తరణ చేపట్టారు. మరో 50 కిలోమీటర్లను పునరుద్ధరించనున్నారు. రూ.12 కోట్లతో గజ్వేల్-ముట్రాజ్‌పల్లి మధ్య విస్తరణ పనులు సాగుతున్నాయి. రెండు నెలల కిందట గజ్వేల్ నియోజకవర్గంపై సీఎం సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరిన మేరకు రోడ్ల అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు అయ్యాయి. శతాశాతం విస్తరణ పూర్తి చేసి.. రవాణా సౌకర్యాలు సమకూర్చి ముఖ్యమంత్రి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.


విస్తరణకు నోచుకోని గజ్వేల్-క్యాసారం రోడ్డు

మిగిలిన పనులే కీలకం

మూడేళ్లలో రోడ్ల అభివృద్ధి సందర్భంగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ఆర్డీసీ దృష్టిసారించటంతో పనులు వేగవంతమయ్యే అవకాశం ఉంది. గజ్వేల్ నుంచి క్యాసారం, దాచారం మీదుగా సింగాటం, రాజీవ్‌రహదారి- గుండన్నపల్లి, రాజీవ్ రహదారి- ములుగు నుంచి బండనర్సంపల్లి, ఆలియాబాద్ మీదుగా కొట్యాల, కర్కపట్ల వరకు ఒక్క వరుస ఉంది. దీనిని విస్తరించాల్సిన అవసరం ఉంది. వంటిమామిడి నుంచి క్షీరసాగర్ మీదుగా.. అనంతారం వరకు, అడివిమజీదు- అనంతారం, జగదేవపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాజపేట వరకు, మునిగడప నుంచి కొండపోచమ్మ దేవాలయం, తీగుల్ నర్సాపూర్ నుంచి చేర్యాల మండలం గూడెం, వర్గల్ మండలం మినాజిపేట నుంచి తునికిఖల్సా, మనోహరాబాద్ రంగాయిపల్లి, చెట్లగౌరరాం, తూప్రాన్ మండలం ఘన్‌పూర్, రామాయిపల్లి తదితర గ్రామాల్లో రోడ్లను విస్తరిస్తే ప్రజలకు లబ్ధి చేకూరనుంది. ఆర్డీసీ సంస్థ తోడ్పాటుతో నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శం చేసేలా కృషి చేస్తున్నట్లు ర.భ శాఖ డీఈ బాలప్రసాద్ తెలిపారు.

కస్తూర్బా ఉపాధ్యాయుల ధర్నా

సంగారెడ్డి మున్సిపాలిటీ: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కస్తూర్బా ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పదో పీఆర్సీకి అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలోని మహిళలకు వర్తించే విధంగా 27 ప్రసూతి సెలవులను వర్తింపజేయాలన్నారు. ఆదివారాలు, సెలవు రోజుల్లో పని చేసే ఉపాధ్యాయులకు మరుసటి రోజు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని తెలిపారు. ధర్నాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షురాలు సువర్ణ, కస్తూర్బా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 9న జాతీయ లోక్ అదాలత్

సంగారెడ్డి మున్సిపాలిటీ: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో సెప్టెంబరు 9న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భవాని తెలిపారు. సోమవారం ఆమె కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. లోక్ అదాలత్‌లో రాజీ కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

'వికలాంగుల చట్టం అమలుకు ఉద్యమిస్తాం'


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌పీఆర్‌డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు

సంగారెడ్డి మున్సిపాలిటీ: 2016 వికలాంగుల చట్టం అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎన్‌పీఆర్‌డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. వికలాంగుల జాతీయ హక్కుల వేదిక జాతీయ రాష్ట్ర మహాసభలు రెండో రోజైన సోమవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో పీఆర్ఎస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, ఉద్యోగాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. రూల్స్ రూపొందించకుండా వికలాంగుల సంక్షేమంపై మాట్లాడే అర్హత ప్రధాని మోదీకి లేదన్నారు. సమావేశంలో ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు జ్యోతి, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి అడివయ్య, నాయకులు వరమ్మ, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

శిశుమందిరాల్లో ఉత్తమ పౌరుల నిర్మాణం

మెదక్: క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారం, ధైర్యసాహసాలతో కూడిన విద్యను అందిస్తూ శిశుమందిరాలు ఉత్తమ పౌరులను తయారు చేస్తున్నాయని విద్యాభారతి తెలంగాణ, ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల సేవా ప్రముఖ్ కుందూరి విద్యాన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సరస్వతి శిశుమందిర్‌లోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోషకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక సమాజానికి తగినట్టుగా అధ్యాపకులకు విద్యాపీఠం ద్వారా శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రేమ, ఆప్యాయతలతో చదువు నేర్పితే విద్యార్థులు అన్ని విషయాలు ఆసక్తిగా నేర్చుకుంటారన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ బోధనలో భాగంగా పాఠశాలలో నూతన కంప్యూటర్ ప్రొజెక్టర్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా ప్రముఖ్ వెంకట్‌రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్కాజి సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి మచ్చేంద్రనాథ్, ప్రధానాచార్యులు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి శిక్షణ

చేగుంట, న్యూస్‌టుడే: వృత్తికి పూర్తిగా దూరంగా ఉంటే ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణ ఇప్పిస్తామని మెదక్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి జ్యోతిపద్మ అన్నారు. సోమవారం నార్సింగి మండలం జప్తిశివునూర్‌లోని సరోజినినగర్ వేశ్యాగృహాల నిర్వాహకులకు హైదరాబాద్ ఎన్‌జీవో ప్రతినిధి సునితతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిపద్మ మాట్లాడుతూ యువతి, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి వారు అభ్యంతరం తెలిపారు. కనీసం తమకు పింఛన్లు కూడా ఇవ్వటం లేదని అన్నారు. వయస్సు పైబడ్డ వృద్ధులకు కూడా పింఛను ఇవ్వటం లేదని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వారికి చికిత్సలు చేయడం లేదని తెలిపారు. తమను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. సమాజంలో గౌరవ ప్రదంగా జీవించడానికి మంచి ఉపాధి చూపిస్తే ఈ వృత్తిలో ఎందుకు ఉంటామని వారు వాపోయారు. ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మీరు ముందుకు వస్తే శిక్షణ ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో రామాయంపేట సీడీపీవో జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.